# ప్రజాతపన

prajathapana.com

News that matters




అసహనంతో ఒరిగే ప్రయోజనం ఏమీ లేదు, ఓర్పు వహించండి, విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది.


- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 14 మంగళవారం 21 ఫిబ్రవరి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## ప్రధాని ర్యాలీకి అనుమతిలేదు

### నరేంద్రమోదీ ర్యాలీకి మేఘాలయ ముఖ్యమంత్రి అనుమతి నిరాకరణ

**మేఘాలయ :**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ర్యాలీకి మేఘాలయలో చుక్కెదురైంది. మేఘాలయలోని స్టేడియంలో ప్రధాని మోదీ బీజేపీ ర్యాలీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతి నిరాకరించిన వ్యవహారంసంచలనం రేపింది. ముఖ్యమంత్రి కాన్రాడ్ కె సంగ్మా సొంత నియోజకవర్గమైన సౌత్ తురాలోని పీఏ సంగ్మా స్టేడియంలోప్రధాని మోదీ ఎన్నికల ర్యాలీనినిర్వహించేందుకు బీజేపీకి మేఘాలయ క్రీడా విభాగం అనుమతి నిరాకరించింది. ఫిబ్రవరి 24వతేదీన షిల్లాంగ్, తురాలో ప్రధాని మోదీఎన్నికల ప్రచారం నిర్వహించాల్సి ఉంది. "స్టేడియంలో ఇంత పెద్ద సమావేశాన్ని నిర్వహించడం సరికాదని మేఘాలయ క్రీడా విభాగం పేర్కొంది, స్టేడియంలో నిర్మాణ పనులు ఇంకా కొనసాగు తున్నందున సైట్‌లో ఉంచిన మెటీరియల్ భద్రత కోసం సభకు అనుమతించడం లేదని జవాబిచ్చారు. అందువల్ల ప్రత్యామ్నాయ వేదిక అలోట్‌గ్రే క్రికెట్ స్టేడియంలో సభ అనుమతి విషయమై పరిశీలిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి స్వప్నిల్ టెంబే తెలిపారు. 127 కోట్లతో నిర్మించిన ఈ స్టేడియాన్ని గతేడాది డిసెంబర్ 16న ముఖ్యమంత్రి ప్రారంభించారు. స్టేడియం ప్రారంభోత్సవం జరిగిన రెండు నెలల తర్వాత ప్రధానమంత్రి ర్యాలీకి స్టేడియం అసంపూర్తిగా ఉందని, అందుబాటులో లేదని ఎలా ప్రకటించగలరని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు." కాన్రాడ్ సంగ్మా,ముకుల్ సంగ్మా మమ్మల్ని చూసి భయపడుతున్నారా? వారు మేఘాలయలో బీజేపీ వేవ్‌ను అరికట్టడానికి ప్రయత్నిస్తున్నారు. మీరు ప్రధానమంత్రి ర్యాలీని ఆపడానికి ప్రయత్నించవచ్చు, కానీ రాష్ట్ర ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వడానికి నిర్ణయించు కున్నారు" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రితురాజ్ సిన్హా అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల ర్యాలీలకు ప్రజల స్పందన చూసి ఇతర పార్టీలు అవాక్కయ్యాయని సిన్హా ఆరోపించారు.

## 2024 లోక్‌సభ ఎన్నికలకు ఏక్‌నాథ్ శిండేతో కలిసి వెళ్తాం

**కోల్హాపూర్ :**



మహారాష్ట్ర కోల్హాపూర్‌లో జరిగిన బీజేపీ విజయ్ సంకల్ప్ సభలో కేంద్ర హోం మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా ప్రసంగిస్తూ కీలక ప్రకటన చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ఏక్‌నాథ్ శిండేతో కలిసి వెళ్తామని స్పష్టం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకమౌతున్నాయని షా ఆరోపించారు. అయితే మోదీనిఓడించడం ఎవరి తరమూ కాదన్నారు. బీజేపీ సమృద్ధ భారత నిర్మాణం చేస్తుందన్నారు. రాబోయేవి మోదీని తిరిగి గెలిపించే ఎన్నికలు మాత్రమే కావని, సమృద్ధ భారత్ నిర్మాణం కోసం జరుగుతున్న ఎన్నికలని షా చెప్పారు. బీజేపీ ఆధునిక, సాంస్కృతిక భారత్‌ను నిర్మిస్తుందని చెప్పారు. 2014కు ముందు ప్రతి మంత్రీ తనను తాను ప్రధానిగా భావించుకునేవారని, అవినీతి తీవ్రంగా ఉండేదని షా ఆరోపించారు. ఉగ్రవాదులు రెచ్చిపోతున్నా చోద్యం చూస్తుండిపోయేవారని షా గత పాలకులను ఎద్దేవా చేశారు. 2014కు ముందు శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా ఉండేదని ఆయన వాపోయారు. శివాజీ జయంతి వేళ అమిత్ షా శివాజీ సాహసాలను కొనియాడారు. భారతమాత బానిస శృంఖలాలను తెంచేందుకు శివాజీ వీరోచితంగా పోరాడారని షా కీర్తించారు. సభలో షా ప్రధాని మోదీ పాలనాతీరుపై ప్రశంసలు కురిపించారు. మోదీ హయాంలో రక్షణ, విదేశీ నీతి అత్యంత ప్రభావవంతంగా ఉందని షా చెప్పారు. కొందరు అధికారం కోసం సిద్ధాంతాలు వదిలిపెట్టారంటూ అమిత్ షా శివసేన ఉద్ధవ్ వర్గం అధినేత ఉద్ధవ్ థాకరేపై విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో కలిసి పోటీచేసి అధికారం కోసం తమ ప్రత్యర్థులతో షా చేతులు కలపడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. అయితే ప్రస్తుతం విల్లు, బాణంతో అసలైన శివసేన మళ్లీ బీజేపీతో కలిసిపోయిందని షా చెప్పారు. ఎన్నికల సంఘం) నిన్న శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఉద్ధవ్ థాకరే కు షాకిచ్చింది. శివసేన పార్టీ పేరును, గుర్తును ఏక్‌నాథ్ షిండే వర్గానికి కేటాయించింది. శివసేన పార్టీ గుర్తు అయిన విల్లు, బాణం గుర్తును షిండేకు కేటాయిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం

(మిగతా 2లో)

## ధ్యాంక్యూ.. ఇండియా

**న్యూఢిల్లీ :**




భూకంప ధాటికి చెల్లాచెదురైన టర్కీకి పెద్ద ఎత్తున సాయం అందిస్తోంది భారత్. ఆపరేషన్ దోస్త్ పేరిట సహాయక చర్యల్లో పాల్గొంటోంది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడి రెస్క్యూ ఆపరేషన్‌కు సహకరిస్తున్నాయి. దీనిపై టర్కీ పౌరులు సంతోషం వ్యక్తం చేశారు. భారత్‌కు థాంక్స్ చెప్పారు. భారత్ నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వచ్చి తమకు ఎంతో సాయం చేస్తున్నాయని, అండగా ఉంటున్నారని ఆనందంగా చెప్పారు."ఇప్పుడే ఇండియా నుంచి సహాయక బృందాలు వచ్చాయి. మాకు ఎంతో సాయ చేశాయి. మేం ఒంటరిగా మిగిలిపోతామేమో అని భయపడ్డాం. కానీ వీళ్లు వచ్చాక మాకు ధైర్యం వచ్చింది. మీ మద్దతు మేమెప్పటికీ రుణపడి ఉంటాం. థాంక్యూ. గాడ్ బ్లెస్ యూ." ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది శిథిలాల కింద నలిగిపోతున్న వారిని గుర్తించి బయటకు తీస్తున్నారు. ఓ ఆరేళ్ల చిన్నారితో పాటు 8 ఏళ్ల చిన్నారినీ కాపాడారు. ఇండియా నుంచి ప్రత్యేక విమానాల్లో మెడికల్ సప్లైస్ ఇప్పటికే అందుతున్నాయి. అక్కడే మొబైల్ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నారు. స్పెషల్ రెస్క్యూ టీమ్ కూడా అక్కడికి వెళ్లింది. లైఫ్ సేవింగ్ డ్రగ్స్, క్రిటికల్ కేర్ ఎక్విప్‌మెంట్‌నూ అందిస్తోంది. రూ. 7 కోట్ల విలువైన పరికరాలనూ అందించి అక్కడి వారికి అండగా నిలబడుతోంది. 5,495 టన్నుల ఎమర్జెన్సీ రిలీఫ్ మెటీరియల్ అందించింది. అటు సిరియాకు కూడా ఇదే స్థాయిలో సాయం అందిస్తోంది భారత్. టర్కీ, సిరియాలో భూకంప బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గంటల కొద్ది శిథిలాల కింద నలిగిపోయిన వారిని గుర్తించి కాపాడుతున్నాయి బృందాలు. ఈ క్రమంలోనే టర్కీలో దాదాపు 278 గంటల పాటు శిథిలాల కిందే చిక్కుకుని నరకయాతన అనుభవించిన ఓ 45 ఏళ్ల వ్యక్తిని కాపాడారు. భూకంపం వచ్చిన రోజునే ఇలా శిథిలాల కింద ఇరుక్కుపోయాడా వ్యక్తి. అప్పటి నుంచి సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. 12 రోజుల తరవాత ఆయనను గుర్తించిన సిబ్బంది సురక్షితంగా బయటకు తీసింది. ఇలా చాలా మంది రోజుల పాటు ఇలా శిథిలాల కిందే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. బయటకు వచ్చే దారి తెలియక ఆకలితోనకనకలాడిపోతున్నారు. 278 గంటల

(మిగతా 2లో)

## తండ్రి కోసం...కూతురు



**తిరువనంతపురం :**

కాలేయ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతోన్న తన తండ్రికి అవయవదానం చేయడానికి ముందుకొచ్చిన బాలికకు వయసు ఆటంకంగా మారింది. దీంతో తండ్రి ప్రాణాలు కాపాడుకోడానికి ఆమె న్యాయస్థానానికి వెళ్లి అనుమతి తెచ్చుకుంది. తండ్రికి లివర్ దానం చేసి.. దేశంలోనే అతి పిన్న వయస్కురాలైన అవయవ దాతగా గుర్తింపు పొందింది కేరళకు చెందిన 17 ఏళ్ల ఇంటర్ బాలిక దేవానంద. తండ్రి కోసం ఆమె చేసిన సాహసాన్ని అందరూ కొనియాడుతున్నారు. దేశంలో 18 ఏళ్లలోపు వ్యక్తులు అవయవదానానికి అనర్హులు కావడంతో దేవానంద కేరళ హైకోర్టును ఆశ్రయించింది. దీర్ఘకాల కాలేయ

(మిగతా 2లో)




**ప్రజా తపన,**

చాలామందికి మాతృభాష ద దినోత్సవానికి, తెలుగు భాష దినోత్సవానికి తేడా తెలియదు. మాతృభాష అంటే మనిషి తల్లి గర్భం నుండి పుట్టిన తర్వాత, ద్వారా తన చుట్టుపక్కల ఉన్నటువంటి సమాజం ద్వారా నేర్చుకునేటువంటి భాషని మాతృభాష అంటారు. ప్రపంచంలో 6 వేలకు పైబడి భాషలున్నప్పటికీ సంఖ్యాపరంగా కొన్ని భాషలు మాట్లాడేటటువంటివారు ఎక్కువగాను కొన్ని భాషలు మాట్లాడేటటువంటి వారు తక్కువగాను ఉంటున్నారు. ప్రతి భాషకు ఒక విశిష్టత, వైవిధ్యత, సొగసు కలిగి ఉంటుంది ఆ భాష అంతరిస్తే ఆ భాషలోని సంస్కృతి అంతరించిపోతుంది. ఒక భాష అంతరించిపోవడం అంటే ఒక జాతి సంస్కృతి అంతరించిపోవడంతో సమానం. జీవ వైవిధ్యాన్ని కాపాడుకుంటూ మాతృభాషను ప్రేమించాలి, ప్రాథమిక విద్యా దశలో మాతృభాషలో విద్యాబోధన జరగడం వల్ల శిశువు మేధస్సు వికసిస్తుందని మేధావుల అభిప్రాయం. మాతృభాషను ప్రేమించాలి పరభాషను గౌరవించాలి. ప్రపంచంలోని అన్ని భాషలు సమానమే అని యునెస్కో ఫిబ్రవరి 21వ తారీఖున 2000 సంవత్సరంలో ఈ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం అధికారికంగా జరుపుకోవడం ప్రారంభించింది.

మరి ఫిబ్రవరి 21 వ తారీఖున ఎందుకు ప్రకటించింది అనే ప్రశ్న మనం వేసుకుంటే. 1947లో మనకు స్వాతంత్రం లభిస్తుంది, పశ్చిమబెంగాల్లోని ప్రాంతాన్ని రెండు భాగాలుగా విభజించి తూర్పు బెంగాల్లోని ప్రాంతాన్ని పాకిస్థాన్ లో కలిపింది. తూర్పు బెంగాల్ లోని పాకిస్తాన్లో ఉర్దూ అధికంగా మాట్లాడేటటువంటి, తమ బెంగాలీ భాషను పట్టించుకోవడంలేదని, భాషకు పట్టం కట్టడం లేదని తూర్పు బెంగాలీలు పోరాటం చేయడం ప్రారంభించారు. ఆ పోరాటం పెరిగి 1952లో భాష కోసమే పోరాటం చేసినటువంటి ఘనత తూర్పు బెంగాలీలది. 1952 ఫిబ్రవరి 21 వ తారీఖున పాకిస్తాన్ సైనికులు భాష కోసం చేస్తున్నటువంటి పోరాటం మీద కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో భాష కోసం పోరాటం చేస్తున్న ఇద్దరు మాతృభాషా వీరులు కన్నుమూశారు. వారు చేసిన పోరాటానికి గుర్తుగా ఫిబ్రవరి 21 వ తారీఖున యునెస్కో మాతృభాషా దినోత్సవం గా ప్రకటించింది. ఒక భాష కోసం పోరాటం చేసిన ఉద్యమం కాస్త దేశ విభజనకు దారితీసి బంగ్లాదేశ్ అనే దేశంగా అవతరించింది. భాష అంత మహత్తు ఉంది. ప్రపంచంలోనే అన్ని దేశాలు ఈ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచంలోనే ఏ భాష తక్కువది కాదు అనేది మనం తెలుసుకోవాలి. ఏ భాషకు ఉన్న విలువ ఆ భాషకు ఉంటుంది, పరభాషీయులను గౌరవించినప్పుడే స్వభాష విలువ కూడా పెరుగుతుంది. సాధ్యమైనంత వరకు మాతృభాషనే మాట్లాడడానికి అందరూ ప్రయత్నించాలి.




**ప్రజాతపన.**

ఫిబ్రవరి 21 వ తేదీ అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 21 %ఉ% 22,2023 వ తారీఖులలో ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగం మరియు సమైక్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం-తెలుగు ప్రాశస్త్యంఅనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలియజేసారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్ తెలుగు విభాగం సమావేశ మందిరంలో జరిగిన మీడియా సమావేశంలో అంతర్జాతీయ సదస్సు కార్యక్రమ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం మీడయా తో మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు భాషా వైభవం నలుదిక్కుల విస్తరించి నేడు భారతదేశంలో భాషా ప్రయుక్తంగా 16 కోట్లమంది వ్యవహార్తలతో ప్రథమ స్థానంలో నిలిచిందని జాతీయ అధికారభాష కాగల శక్తి మన తెలుగు భాషకుందని 15 వ శతాబ్దంలోనే శ్రీ కృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అనటంలో అదే అర్ధం ఇమిడిఉందని అటువంటి మాతృభాషా ప్రాశస్త్రాన్ని భావితరాలకు వారసత్వ సంపదగా అందించాలనే లక్ష్యంతో ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసారు. ఈ సదస్సులకు దేశవిదేశాలనుండి ప్రముఖ వక్తలు హాజరవుతున్నారని ముఖ్యంగా ప్యారిస్ నుండి ఆచార్య డేనియల్ నేజర్స్ ,శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ విశ్రాంతాచార్యులు




ఆచార్య శలాక రఘునాధశర్మ,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి వరప్రసాదమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి , ఆచార్య కప్పగంతుల శ్రీనివాస్ వంటి పండితులు హాజరవుతున్నారని ప్రారంభ సమావేశానికిముఖ్యఅతిథిగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి,గౌరవ అతిథిగా ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆర్ట్స్ %ఉ% కామర్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య ఎ నరసింహారావు, ముగింపు సమావేశానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య కె సమత,రిజిస్ట్రార్ ఇన్ ఛార్జి ఆచార్య యన్ కిషోర్ బాబు ముఖ్య,గౌరవ అతిథులుగా హాజరవుతారని రెండు సభా మందిరాలలో 12 సమావేశాలు నిర్వహిస్తున్నామని 68 మంది ప్రతినిధులు వివిధ సమావేశాలలో వక్తలుగా హాజరవుతారని,తెలుగు భాషా పరిశోధన,తెలుగు భాష-అంతర్జాల వినియోగం,తెలుగు ప్రసార మాధ్యమాలు-భాషా విశేషాలు,ప్రాచీన సాహిత్య-భాషా విశేషాలు, పోడుపుకథలు- సామెతలు,పుస్తకప్రచురణ-నిత్యజీవనంలో తెలుగు,తెలుగు జానపద/గిరిజన/బాల సాహిత్యాంశాలు,ఆధునిక భాషా సాహిత్యాంశాలు, విదేశాలలో తెలుగు భాషాబోధన-సంస్కృతుల వ్యాప్తి,తెలుగు భాషా పరిరక్షణ-ఉద్యమస్ఫూర్తి,తెలుగు భాషా బోధన-శాస్త్రీయ దృక్పధం,శాస్త్రీయ సంగీతం/గేయ సాహిత్యం/పద్యపఠనం/గజల్స్ వంటి అంశాలపై విస్తృతమైన చర్చ,సమావేశాలు జరుగుతాయని వివరించారు. మూడవ సభా మందిరంలో %ఐదీూవీ% అనే అమెరికాకు చెందిన సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగే భాగవత ఆణిముత్యాలు అనే అంశంలో పద్యపఠన,భావార్ధ వివరణ అంతర్జాతీయ బృందంచే భాగవతం గురించి పోతనామాత్యుని గురించి చర్చలుంటాయని ఈ కార్యక్రమంలో శ్రీ మెరుగుమిల్లి వేంకటేశ్వర్లు బృందంచే భాగవత సంకీర్తన జరుగుతుందని భాగవత ప్రసంగాలలో సినీ నటులు శ్రీ తనికెళ్ళ భరణి,డా అద్దంకి శ్రీనివాస్ గార్ల ప్రసంగాలు ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు ఆచార్య వెలమల సిమ్మన్న,ఆచార్య జి యోహాన్ బాబు,సదస్సు సమన్వయకర్తలు డా బూసి వెంకటస్వామి,డా మూర్తి రేమెళ్ళ,సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త శ్రీ పికన్నయ్య తదితరులు హాజరయ్యారు

# 2024 లోక్‌సభ ఎన్నికలకు ఏక్‌నాథ్ శిండేతో కలిసి వెళ్తాం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంది. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన తరపున గెలిచిన 55 మందిలో 40 మంది షిండే వెంటే ఉన్నారు. మొత్తం ఎమ్మెల్యేలకు కలిపి 47,82,440 ఓట్లు పోలవగా, షిండే వర్గానికి చెందిన 40 మంది ఎమ్మెల్యేలకు 36,57,327 ఓట్లు దక్కాయి. మొత్తం ఓట్లలో 76 శాతం షిండే వర్గానికి దక్కగా ఉద్ధవ్ వర్గానికి చెందిన 15 మంది ఎమ్మెల్యేలకు 12 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. 2018లో శివసేన పార్టీ రాజ్యాంగంలో సవరణలను తమకు చూపించలేదని, అవి తమకు సమ్మతం కాదని ఎన్నికల సంఘం వ్యాఖ్యానించింది. 2019లో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 2019) శివసేన బీజేపీ పొత్తులో సీట్లు పంచుకుని అధికారం చేపట్టేందుకు కావాల్సిన స్థానాలు సంపాదించారు. బీజేపీకి ఎక్కువ స్థానాలు రావడంతో బాల్ థాకరే సమయంలోనే కుదిరిన పాత ఫార్ములా ప్రకారం ఎవరికి ఎక్కువ స్థానాలు వస్తే వారికే ముఖ్యమంత్రి పీఠమనే విషయానికి ఉద్ధవ్ తిలోదకాలిచ్చారు. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి మహావికాస్ అఘాడి ఏర్పాటు చేసుకుని రెండున్నరేళ్లు మహారాష్ట్ర సీఎంగా కొనసాగారు. అయితే హిందుత్వ సిద్ధాంతాలపై ఉద్ధవ్ రాజీ పడటంతో ఆయన భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. సీఎం పదవి కోల్పోవడంతో పాటు మెజార్టీ శివసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు శివసేన ఎమ్మెల్యే షిండే జట్టులో చేరిపోయారు. ఉద్ధవ్ ఒంటరివారైపోయారు.

# థ్యాంక్యూ.. ఇండియా

(మొదటిపేజీ తరువాయి)

తరవాత ఆ వ్యక్తిని బయటకు తీసి ఓ స్ట్రెచర్‌పై తీసుకొచ్చింది సిబ్బంది. గోల్డెన్ థర్మల్ జాకెట్ కప్పి స్ట్రెచర్‌కు కట్టేసి సేఫ్‌గా బయటకు తీసుకొచ్చారు. అప్పటికే సిద్ధంగా ఉన్న ఆంబులెన్స్‌లోకి ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ వ్యక్తి ముఖం మాత్రం బయటకు కనబడలేదు. అంతకు ముందు ఎంతో శ్రమించి 14 ఏళ్ల బాలుడిని కాపాడారు. దేశవ్యాప్తంగా 200 ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నట్టు టర్కీ వైస్ ప్రెసిడెంట్ వెల్లడించారు. ఇప్పటికే టర్కీ, సిరియాలో భూకంపం కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 41 వేలు దాటింది. వేలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. లక్షలాది మంది ఎలాంటి షెల్టర్ లేకుండా చలిలోనే వణికిపోతున్నారు.

# ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ

## - కోర్సును ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు -టీటీడీ జేఈవో సదా భార్గవి

**తిరుపతి,**

కోవిడ్ అనంతర పరిణామాల నేపథ్యంలో ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని టీటీడీ జేఈవో సదా భార్గవి చెప్పారు. విద్యార్థులు ఆయుర్వేద వైద్యాన్ని ఇష్టపడి చదివి లోతైన పరిజ్ఞానం సంపాదిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల 2022-23 బ్యాచ్ నూతన విద్యార్థులకు 15 రోజుల శిక్షణా కార్యక్రమం కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జేఈవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదా భార్గవి మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత విద్యనభ్యసించడం విద్యార్థుల పూర్వజన్మ సుకృత మన్నారు. ఎంబిబిఎస్ సీటు రానందువల్ల ఆయుర్వేద వైద్యంలో చేరామనే అభిప్రాయం ఉంటే వెంటనే వదిలేయాలన్నారు. ఎంబిబిఎస్ సీటు వదులుకుని ఆయుర్వేద వైద్య కోర్సులో చేరుతున్న వారు చాలామంది ఉన్నారని ఆమె తెలిపారు. భారతీయ సనాతన వేదాలతో మిళితమై ఉన్న ఆయుర్వేద వైద్యాన్ని ప్రపంచమంతా ఆదరిస్తోందన్నారు. కోవిడ్ సోకిన వారు, కోవిడ్ సోకకుండా ముందు జాగ్రత్తలు పాటించిన వారు ఆయుర్వేద కషాయాలు, మందులు




వాడిన విషయం అందరికీ తెలుసునన్నారు. భారతీయుల వంటిల్లే పెద్ద వైద్యాలయమని ఆమె చెప్పారు. సామాజిక, వాతావరణ మార్పుల వల్ల జనానికి అనేక జబ్బులు వస్తున్నాయని, వీటిని పూర్తిగా నయం చేయడం, రాకుండా చేయగలిగే శక్తి ఆయుర్వేదానికి ఉందని జేఈవో వివరించారు. ఆయుర్వేద వైద్యం సమాజానికి ఎలా ఉపయోగపడుతుందో అర్థం చేసుకుని దాన్ని జనంలోకి తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు. టీటీడీ ఆయుర్వేద కళాశాలకు 40 సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. కళాశాలలో సెమినార్ హాల్ నుంచి అవసరమైన అన్ని వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయస్థాయి సెమినార్లు,వర్క్ షాప్ లు నిర్వహిస్తామన్నారు. 15 రోజుల శిక్షణా కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆయుర్వేద కళాశాలను ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, ఆయుర్వేద ఆసుపత్రిని సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ చక్కగా నిర్వహిస్తున్నారని జేఈవో అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మురళీ కృష్ణ కళాశాల ప్రగతి, ఇక్కడి విద్యార్థులు సాధించిన విజయాలు, అందుకున్న ఉన్నత స్థానాల గురించి వివరించారు. ఆసుపత్రి అభివృద్ధి, నిర్వహణ పై సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరం తో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తండ్రి కోసం...కూతురు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాధితో బాధపడుతున్న తన తండ్రి ప్రతీష్‌కు అవయవదానానికి అనుమతించాలని కోరింది. త్రిసూర్‌లోని అలువకు చెందిన ప్రతీష్ (48) స్థానికంగా ఓ కేఫ్‌ను నడుపుతున్నారు. అయితే, ఆయన కాలేయ సంబంధిత అనారోగ్యానికి గురికావడంతో ఆస్పత్రిలో చేరారు. దానికి కేన్సర్ కూడా తోడువ్వటంతో కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు చెప్పారు. దీంతో అవయవ దాతల కోసం కుటుంబసభ్యులు వెదికినా ఫలితం లేకపోయింది. చివరకు తన కాలేయాన్ని తండ్రికి ఇవ్వాలని ఇంటర్ చదువుతోన్న ఆయన కుమార్తె దేవానంద నిర్ణయించుకుంది. కానీ, మానవ అవయవ మార్పిడి చట్టం 1994 ప్రకారం.. మైనర్లు అవయవాలను దానం చేయడానికి అంగీకరించదు. అన్ని అవకాశాలను అన్వేషించి, ఇలాంటి కేసులో మైనర్‌ను అవయవ దానం చేయడానికి కోర్టు అనుమతించిందని గుర్తించిన తర్వాత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. అసమానతలకు వ్యతిరేకంగా పోరాడినందుకు దేవానందను మెచ్చుకున్న కోర్టు.. తండ్రికి అవయవ దానానికి అనుమతించింది. కోర్టు అనుమతితో తండ్రికి లివర్ దానం చేసింది. ఫిబ్రవరి 9న రాజాగిరి ఆస్పత్రిలో కాలేయ మార్పిడి చికిత్సను చేశారు. దేవానంద సాహసాన్ని అభినందిస్తూ చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చును ఆస్పత్రే భరించింది. వారం రోజుల తర్వాత దేవానందను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు



ప్రజా తపన
prajathapana.com
News that matters

# పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ :**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి చివరి వారంలో ప్రారంభం కానున్నాయి. ఈ నెల 27 నుంచి బడ్జెట్ సమావేశాలు జరపనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. అయితే ఈసారి రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. తొలుత రెండు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. మొదటి రోజున గవర్నర్ ప్రసంగం, బీఏసీ సమావేశం ఉంటాయి. రెండో రోజు సంతాప తీర్మానాలు, వాయిదా ప్రకటన ఉంటాయి. రెండో విడత సమావేశాలు మార్చి 6న ప్రారంభం అవుతాయి. బడ్జెట్ సమావేశాలు 13 రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించారు. విశాఖలో మార్చి 3, 4 తేదీల్లో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలోనే, అసెంబ్లీ సమావేశాలు రెండు విడతల్లో జరపనున్నట్టు చెబుతున్నారు. బడ్జెట్‌ను ఎప్పుడు ప్రవేశ పెడతారన్నదానిపై స్పష్టత లేదు. రెండో విడత సమావేశాల్లోనే పెట్టే అవకాశం ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ 2,56,256 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఈసారి అంతకు మించి బడ్జెట్ లెక్కలు ఉండాలని మంత్రి బుగ్గన అధికారులకు సూచనలు చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ 2.65 లక్షల కోట్ల నుంచి2.75 లక్షల కోట్ల రూపాయల మధ్య ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని శాఖలకు సంబంధించిన ఉన్నత అధికారులు అంచనాలు రూపొందించుకోనున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు.. అవసరమైన మేరకే.. నిధులను కోరాల్సిందిగా సూచిస్తున్నారు. గత ఏడాది తరహాలోనే సంక్షేమానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వం స్పష్టంగా భావిస్తుంది. అంతే కాదు వచ్చేది అంతా ఎన్నికల సమయమే కాబట్టి.. సంక్షేమానికి ఒకింత ఎక్కువే ఇవ్వాలి కాని, లోటు ఉండొద్దని ఇప్పటికే ఆర్థిక శాఖ అధికారులకు ప్రభుత్వ పెద్దలు సూచించారు. ఇక అభివృద్ధి విషయంలోనూ ఈసారి ఎక్కువగా ఫోకస్ పెట్టక తప్పని సరి పరిస్థితి ఏర్పడింది.అత్యంత ప్రాదాన్యత కలిగిన రోడ్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో రోడ్లకు భారీగానే నిధుల కేటాయింపు జరపాల్సి ఉంటుంది. అలాగే గృహ నిర్మాణంలోనూ ఇటీవల కాలంలో ప్రభుత్వం పై విమర్శలు వచ్చాయి. ఇళ్ల నిర్మాణం విషయంలో కూడ టార్గెట్‌ను రీచ్ కాలేకపోతుందని.. కేవలం పది శాతం ఇళ్లను మాత్రమే కట్టారని ప్రతిపక్షాలు ఆరోపణలతో హాల్ చల్ చేస్తున్నాయి. దీంతో త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన నిధులను కేటాయించకుంటే.. ఎన్నికల నాటికి ఇళ్ల నిర్మాణం హామీని అమలు చేయలేకపోయామనే విమర్శలు ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టే ప్రమాదం లేకపోలేదు. గృహ నిర్మాణ శాఖకు భారీగానే నిధులు కేటాయించాల్సి ఉంది. ఇదే తరహాలో ఇరిగేషన్‌కు కూడా నిధుల ఎక్కువే కావాల్సి ఉంటుంది.ఒ వైపు సంక్షేమానికి.. మరోవైపు అభివృద్ధికి అదిక నిధుల కేటాయింపులే చేయాల్సిందేనన్న విషయం స్పష్టం అవుతుంది.ఆదాయార్జన శాఖలపై ప్రధానంగా ఫోకస్ పెట్టాల్సి ఉంటుందని అదికార వర్గాలు అంటున్నాయి. ఈ క్రమంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ, మైనింగ్, రెవెన్యూ వంటి వాటి నుంచి మరింత ఆదాయాన్ని సమకూర్చుకునే దిశగా ప్రణాళికలను తప్పని సరిగా రెడీ చేసుకోవాలి.అంతే కాదు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగానే కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వాలని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలుగా లేని కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు కేటాయించడం వల్ల రాష్ట్రానికి ఒరిగేదేం ఉండదనే అభిప్రాయం కూడ లేకపోలేదు. ఈ క్రమంలో విద్య, వైద్యం వంటి రంగాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశాలుగా తీసుకుంటున్నందున ఈ రంగాలకు సంబంధించి కేంద్రం నుంచి ఎంత మేరకు నిధులను రాబట్టగలమనే అంచనాలను కూడా సిద్ధం చేస్తున్నారు ఆయా శాఖలకు చెందిన అధికారులు.ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ.. అత్యంత ప్రాధాన్యంగా ఏయే అంశాలనైతే ప్రభుత్వం భావిస్తుందో.. వాటికి పెద్ద పీట వేసే దిశగా బడ్జెట్ కూర్పు ఉండబోతోంది.

# మండుతున్న ఎండలు

**విశాఖపట్టణం:**

ఉత్తర భారతం నుంచి వస్తున్న పొడి గాలుల ప్రభావంతో తెలుగు రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం లేదని తెలిపారు. ఉత్తర వాయువ్య దిశ నుంచి వస్తున్న పొడిగాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని అంచనా వేశారు. వచ్చే మూడు రోజులు రాత్రి వేళ ఉష్ణోగ్రతలు తగ్గడంతో పాటు పగటిపూట వేడి పెరుగుతుందని అంచనా వేశారు. తెలంగాణలో క్రమంగా చలి తగ్గుతోంది. నేడు మూడు జిల్లాలకు మాత్రమే ఎల్లో అలర్ట్ జారీ అయింది. సాధారణంగా 5 నుంచి 10 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందనిపిస్తే వాతావరణ విభాగం ఆరెంజ్ అలర్ట్ జారీ చేస్తుంది. 11 నుంచి 15 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంటే ఎల్లో అలెర్ట్ జారీ చేస్తుంటారు. రాబోయే ఐదు రోజులకు సంబంధించి తెలంగాణ వాతావరణ విభాగం నమోదు కానున్న ఉష్ణోగ్రతల అంచనాలను వెదర్ బులెటిన్‌లో వివరించింది. నేడు ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఉండనున్నాయి.ఆకాశం నిర్మలంగా ఉంటుంది. నగరంలో పొగ మంచు ఉదయం సమయంలో ఏర్పడుతుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 34 డిగ్రీలు, 17 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఆగ్నేయ దిశ నుంచి గాలులు గాలి వేగం గంటకు 4 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది” అని వెదర్ బులెటిన్ లో పేర్కొ?న్నారు. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 33.5 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 17.1 డిగ్రీలుగా నమోదైంది.ఆంధ్రప్రదేశ్ వాతావరణ విభాగం తెలిపిన వివరాల మేరకు ఆంధ్రప్రదేశ్, యానాం ప్రాంతాల్లో దిగువ ట్రోపోస్ఫిరిక్ స్థాయిల్లో ఆగ్నేయ, నైరుతి దిశలలో గాలులు వీస్తున్నాయని వెదర్ బులెటిన్ లో పేర్కొన్నారు.ఈ వాతావరణ పరిస్థితుల వల్ల ఏపీలోని ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాం ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు పొడి వాతావరణమే ఉంటుందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటనలో తెలిపింది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ లో కూడా పొడి వాతావరణమే ఉండనుంది. రాయలసీమలో వచ్చే మూడు రోజులు పొడి వాతావరణమే ఉండనుంది. రాయలసీమలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సగటు ఉష్ణోగ్రత కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకూ తక్కువగా ఒకటి లేదా రెండు చోట్ల నమోదయ్యే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఎండలు బాగా పెరగనున్నాయి. మరో మూడు రోజుల వ్యవధిలో ఉభయ గోదావరి జిల్లాలు, ఖమ్మం, భద్రాద్రి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వేడి 38 డిగ్రీల వరకు ఉండనుంది. ఇందులో విజయవాడ?, ఏలూరు, రాజమండ్రి ఉండటం వలన నగర వాసులు తగినంత నీటిని తాగుతూ జాగ్రత్త పడగలరు. మరోవైపున రాయలసీమ?, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల?, కొనసీమ?, విశాఖ, అనకాపల్లి, కాకినాడ?, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో వేడితో పాటు ఉక్కపోత కూడ ఉండనుంది. కానీ రాత్రి, అర్ధరాత్రి, వేకువజామున మాత్రం చల్లగా ఉండనుంది. తెలంగాణ వ్యాప్తంగా చల్లగా, ముఖ్యంగా హైదరాబాదులో 11 నుంచి 15 డిగ్రీల మధ్యన రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు ఉండనున్నాయి” అని ఏపీ వెదర్ మ్యాన్ తెలిపారు.

# సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వందేభారత్

**తిరుపతి :**

ఇండియన్ బుల్లెట్ ట్రైన్ వందే భారత్ రైలు సికింద్రాబాద్-తిరుపతి రూట్ ను అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల మధ్య పరుగులు పెడుతున్న వందే భారత్ రైలు ఇప్పుడు మరో మార్గంలో ప్రయాణించేందుకు సిద్ధమైంది. సికింద్రాబాద్ -తిరుపతి వందే భారత్ రైలును బీబీనగర్-నడికుడి మార్గంలో మిర్యాలగూడ మీదుగా నడపాలని రైల్వే అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ రైలును వరంగల్-ఖాజీపేట మార్గంలో నడపాలని రైల్వే అధికారులు భావించినప్పటికీ ఆ రూట్ లో దూరం ఎక్కువ అవుతుందనే కారణంతో బీబీనగర్-నడికుడి మార్గంలో నడపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీబీనగర్ నుంచి గుంటూరు వరకు ఉన్న రూట్ లో రైల్వే ట్రాక్ ను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా ఏర్పాటుచేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మార్గంలో నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ తిరుపతికి చేరుకుంటుంది. నారాయణాద్రి ఎక్స్ ప్రెస్ 664 కిలోమీటర్ల దూరాన్ని 12.30 గంటల సమయంలో చేరుకుంటుంది. సికింద్రాబాద్ - తిరుపతి మధ్య సాధారణంగా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ మార్గంలో వందేభారత్ రైలును ప్రవేశపెడితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. దీంతో వందే భారత్ రైలుకు మరింత ఆదరణ పెరుగుతుందని అంటున్నారు. సికింద్రాబాద్-తిరుపతి మధ్య వందేభారత్ రైలు వచ్చే అవకాశం ఉందని ఇటీవల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా చెప్పారు. రైల్వే బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే వందే భారత్ రైలును పరుగుపెట్టించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సికింద్రాబాద్-విశాఖ మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ నడుపుతున్నారు. ఈ రైలు అందుబాటులోకి వచ్చాక సికింద్రాబాద్ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణ సమయం భారీగా తగ్గింది. కేవలం 8.40 గంటల్లోనే ప్రయాణికులు విశాఖ చేరుకుంటున్నారు. త్వరలో సికింద్రాబాద్- తిరుపతి మధ్య వందే భారత్ పట్టాలు ఎక్కనుంది. సికింద్రాబాద్-తిరుపతి మధ్య మొత్తం 3 ఆప్షన్స్ ను అధికారులు పరిశీలించారు. ఒకటి బీబీనగర్, నడికుడి, మిర్యాలగూడ మీదుగా, మరొకటి వరంగల్, ఖాజీపేట, కడప మీదుగా, ఇంకొకటి బీబీనగర్ నుంచి గుంటూరు, నెల్లూరు, గూడూరు మార్గాలను అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. పిడుగురాళ్ల నుంచి శావల్యపురం మీదుగా ఒంగోల్, సింగరాయకొండ, కావలి, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట మార్గం కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. వీటన్నిటిలో బీబీనగర్-నడికుడి రూట్ బెటర్ అని నిర్ణయించినట్లు తెలుస్తోంది. గంటకు 130 నుంచి 150 కిలోమీటర్ల వేగంతో రైలు ప్రయాణించేలా ట్రాక్ ను అభివృద్ధి చేసిన అనంతరం అధికారిక ప్రకటన రానుంది. వందే భారత్ రైలు టికెట్ ధర రూ.1150 నుంచి మొదలవుతుంది. సికింద్రాబాద్- తిరుపతి మధ్య నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ ప్రయాణిస్తుంది. ఈ రైలు ప్రయాణ సమయం 12 గంటలు పడుతోంది. వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే 6 నుంచి 7 గంటల సమయం పడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నెలాఖరులోపు వందే భారత్ రైలు అందుబాటులోకి రానుందని రైల్వే అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీసిటీ మరో ఘనతను సొంతం చేసుకుంది. దేశంలో బాగా ప్రాచుర్యం పొందిన వందే భారత్ సెమీ హైస్పీడ్ రైలు విడి భాగాలను శ్రీసిటీలోని బీఎఫ్జీ అనే సంస్థ తయారు చేస్తోంది. బీఎఫ్జీ సంస్థ 2009వ సంవత్సరం నుంచి నిర్మాణ, రవాణా, పవన విద్యుత్ వంటి రంగాల్లోని పరిశ్రమలకు విడిభాగాలను అందిస్తోంది. మెట్రో కోచ్ ల తయారీ సంస్థలు అయిన బొంబార్డియర్, వోల్వో, ఆల్ స్తోమ్ తో పాటు ఇండియన్ రైల్వేస్, జనరల్ ఎలక్ట్రికల్ ఎనర్జీ, కొచ్చిన్ షిప్ యార్డు, గమేశ, థెర్మాక్స్, ఎంసీఎఫ్, బెచ్ టెల్ వంటి వివిధ సంస్థలు దీని సేవలను అందుకుంటున్నాయి. సెమీ హైస్పీడ్ వందే భారత్ రైలులోని ఇంటీరియర్, టాయిలెట్ క్యాబిన్, ఇంజిన్ ముందు భాగాన్ని బీఎఫ్జీ సంస్థ తయారు చేసి అందిస్తోంది. ఒక్కో వందే భారత్ రైలు కోసం 329 రకాల ఫైబర్ రీ ఇన్ ఫోర్స్డ్ ప్లాస్టిక్ ప్యానెళ్లను తయారు చేసి ఇస్తోంది. ఆర్డరు ఇచ్చినప్పటి నుండి కేవలం 10 నెలల్లో బీఎఫ్జీ పూర్తి చేసింది. ప్రాజెక్టును ఆకర్షణీయంగా రూపొందించడానికి వివిధ రంగుల ప్యానెళ్లను ఈ కంపెనీ తయారు చేసింది.

# ఇంకా యాక్టివ్ కానీ గంటా

**విశాఖపట్టణం:**

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు రాజకీయంగా ఇంకా యాక్టివ్ కావడం లేదు. అందరూ రోడ్డెక్కుతున్నా ఆయన మాత్రం ఇంకా రిలాక్సుడ్ రాజకీయాలే చేస్తున్నారు. సొంత పార్టీ ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా ఆయన కనిపించరు. కానీ కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే స్పందిస్తూ ఉంటారు. అదీకూడా సోషల్ మీడియాలో.తాజాగా ఆనపర్తిలో చంద్రబాబు పర్యటనను పోలీసులు అడ్డుకున్న విధానంపై సోషల్ మీడియాలో స్పందంచారు. ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకునే స్థాయికి దిగజారడం అంటే నైతికంగా దిగజారడమే. నియంతృత్వం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ప్రతీసారి రుజువైందని స్పందించారు. నాలుగేళ్లుగా సైలెంట్ గానే ఉన్నారు. మధ్యలో చాలా సార్లు పార్టీలు మారుతారన్న ప్రచారం జరిగింది. కానీ చివరికి ఆయన టీడీపీలోనే ఉండాలని నిర్ణయించుకున్నారు. లోకేష్ పాదయాత్ర ప్రారంభానికి ముందు హైదరాబాద్‌లో యువనేతతో సమావేశం అయ్యారు. లోకేష్ పాదయాత్ర భారీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. అయితే లోకేష్ పాదయాత్ర ప్రారంభోత్సవానికి ఆయన కుప్పం వెళ్లలేదు. నాలుగేల్ల కాలంలో అసెంబ్లీకి కూడా ఆయన హాజరవడం లేదు. వాస్తవానికి ఆయన స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాజీనామా చేశారు. ఆయన రాజీనామా స్పీకర్ వద్ద ఇంకా పెండింగ్‌లో ఉంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ఈ కారణంగానే అసెంబ్లీకి వెళ్లడం లేదని భావిస్తున్నారు.ఎన్నికలు దగ్గరకు వస్తూండటంతో.. తన నియోజకవర్గంలో టీడీపీ తరపున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. క్యాడర్‌ను ఇప్పుడే సమాయత్తం చేసుకుంటున్నారు. ఆయన టీడీపీలోనే ఉంటానని క్లారిటీ ఇవ్వడంపై హైకమాండ్ ఎలా స్పందిస్తుందో ఇంకా స్పష్టత ఇవ్వలేదు. నాలుగేళ్లుగా కేసుల పాలై కష్టపడుతున్న అనేక మంది నేతలు మాత్రం ఇప్పుడు గంటాకు ప్రాధాన్యం ఇస్తే అసంతృప్తి వ్యక్తం చేసే అవకాశం ఉంది. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఎవడండీ గంటా అంటూ స్పందించిన తీరు సంచలనంగా మారింది. ప్రతీ సారి సీటు మార్చుకునే అలవాటు ఉన్న గంటా శ్రీనివాసరావు ఈ సారి ఎక్కడ నుంచి పోటీ చేస్తారన్నదానిపై స్పష్టత లేదు. కానీ ఆయన మాత్రం అప్పుడప్పుడు టీడీపీకి గిగిలింతలు పెడుతున్నారు. ఆయన మళ్లీ ఎప్పుడు యాక్టివ్ అవుతారో కానీ.. టీడీపీ నేతలు మాత్రం ఆయన గురించి మర్చిపోవడం ప్రారంభించారు.

# యూనివర్శిటీలో మృత్యుంజయ హోమం..

**అనంతపురం :**



అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఉపకులపతి నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విశ్వవిద్యాలయ అభివృద్ధికి, చదువుల నాణ్యత పెంచడానికి, విద్యార్థులకు ఇబ్బంది లేని చదువు అందించడానికి, ఇతర సమస్యలపై దృష్టి పెట్టిన తదనుగుణంగా నిర్ణయం తీసుకుంటే అందరూ మెచ్చుకునేవారు. కానీ వీసీ అయి ఉండి ఓ వింత నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఎస్కే యూనివర్సిటీలో ధన్వంతరి మహా మృత్యుంజయ హోమం చేయాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి నిర్ణయం తీసుకున్నారు. అంతే కాకుండా హోమం చేయడానికి అయ్యే ఖర్చును చందాల రూపంలో ఇవ్వాలని ఉద్యోగులకు రిజిస్ట్రార్ లక్ష్మయ్యతో ఏకంగా సర్క్యులర్ జారీ చేయించారు. టీచింగ్ స్టాఫ్ ఒక్కొక్కరు 500 రూపాయలు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఒక్కొక్కరు 100 రూపాయలు ఇవ్వాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీలైతే అంతకంటే ఎక్కువే ఇవ్వొచ్చని సర్క్యులర్ లో కోరారు. యూనివర్సిటీ స్టాఫ్ నుంచి చందాలు వసూలు చేసేందుకు ఏకంగా ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ నే నియమించడం గమనార్హం.ఎస్కే యూనివర్సిటీ వీసీ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు చాలా మందిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. శ్రీకృష్ణ దేవరాయల విశ్వవిద్యాలయంలో ఇటీవలి కాలంలో వరుస మరణాలు సంభవించాయి. కొంత కాలంలో వివిధ కారణాల వల్ల దాదాపు 25 మంది యూనివర్సిటీ సిబ్బంది మృతి చెందారు. దీంతో ఈ విషయంలో వీసీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. విశ్వవిద్యాలయ ఉద్యోగులు వివిధ కారణాల చనిపోతుండటం వల్ల వర్సిటీలో ధన్వంతరి మహా మృత్యుంజయ హోమం చేయాలని ఉపకులపతి నిర్ణయం తీసుకున్నారు. మృత్యుంజయ హోమంతో పాటు శాంతి హోమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగానే రిజిస్ట్రార్ సర్క్యులర్ జారీ చేయడం, ఉద్యోగుల నుండి చందాలు వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.మృత్యుంజయ హోమం చేయాలని వీసీ తీసుకున్న నిర్ణయాన్ని, అందుకోసం చందాలు అడగడాన్ని విద్యార్థి సంఘాలు తప్పుపడుతున్నాయి. ఇలాంటి హోమం లాంటి కార్యక్రమాల వల్ల వర్సిటీలో కులాలు, మతాల మధ్య వైషమ్యాలు పొడచూపే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయంలో మత కార్యక్రమం నిర్వహించడం సబబు కాదని, ఈ నిర్ణయాన్ని ఉపకులపతి, రిజిస్ట్రార్ వెనక్కి తగ్గాలని అన్నారు. వర్సిటీలో కులాలు, మతాలుగా విడదీసే విధంగా హోమాలు చేయడం ఏమాత్రం కరెక్టు కాదని చెప్పారు. హోమాలు, యాగాలు, శాంతి పూజలు చేయడానికి బదులు వర్సిటీ అభివృద్ధిపై దృష్టి సారించాలని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. ఎస్కే యూనివర్సిటీలో తలపెట్టి దల్చిన మహా మృత్యుంజయ హోమం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని.. లేదంటే మత కార్యాన్ని అడ్డుకుంటామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.ఈ అంశంపై రిజిస్ట్రార్ లక్ష్మయ్య మాట్లాడారు. ఇటీవల వర్సిటీలో చాలా మంది బోధన, బోధనేతర సిబ్బంది అకాల మరణం చెందిన నేపథ్యంలో మృత్యుంజయ హోమం నిర్వాహించాలని అనుకున్నట్లు తెలిపారు. తమ పేరిట పూజ చేయించుకోవాలని అనుకునే వారు మాత్రమే చందాలు ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ ఇవ్వాలని బలవంతమేమీ చేయడం లేదని రిజిస్ట్రార్ తెలిపారు.

# రంపచోడవరంలో టీడీపీ దారెటు

**ఏలూరు :**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో రంపచోడవరం ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గం. ఇక్కడ టీడీపీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి. ఆమె ఒంటెద్దు పోకడలకు పోతున్నారనేది కేడర్ ఆరోపణ. మూడున్నరేళ్లుగా శ్రేణులు చెల్లాచెదురవుతున్నా పట్టించుకోవడం లేదట. వంతలతో పడని మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వర్లు, చిన్నం బాబు రమేష్‌లు టీడీపీకి దూరంగా ఉంటున్నారు. ఒకప్పుడు రంపచోడవరం టీడీపీకి కంచుకోట. టీడీపీ పోటీలో లేకపోతే సైకిల్ పార్టీ మద్దతుతో ఇక్కడ వామపక్షాలు బరిలో ఉండేవి. 2004 నుంచి సీన్ మారింది. 2004, 2009లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. తర్వాత వైసీపీకి పట్టం కట్టారు రంపచోడవరం ఓటర్లు.2014లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాజేశ్వరి తర్వాత కండువా మార్చేశారు. 2019 ఎన్నికల్లో సీనియర్లను కాదని రాజేశ్వరికే టికెట్ ఇచ్చింది టీడీపీ అధిష్ఠానం. దాంతో మాజీ ఎమ్మెల్యేలు అలిగినట్టు చెబుతారు. దీనికితోడు వైసీపీ నుంచి వచ్చిన వాళ్లకే టీడీపీలో ప్రాధాన్యం ఇస్తున్నారని రాజేశ్వరిపై ఆరోపణలు ఉన్నాయి. అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాల ఊసే లేదట. ఏదైనా చేస్తే మొక్కుబడిగా ఉంటోందనేది తెలుగు తమ్ముళ్ల ఆవేదన. ఇదే సమయంలో వచ్చే ఎన్నికల కోసం కొందరు టీడీపీ నేతలు పావులు కదుపుతున్నారుమరోసారి పోటీకి రాజేశ్వరి ఆసక్తితో ఉండగా.. టీడీపీ నేత గొర్లె సునీత సైతం కర్చీఫ్ వేస్తున్నారట. మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ.. మాజీ మంత్రులతో టికెట్ కోసం మంతనాలు జరుపుతున్నారట. టిడిపి టికెట్ ఎవరికి కేటాయిస్తారనేది క్వశ్చన్ మార్క్ కావడంతో నేతలు సైలెంట్ అయ్యారు. ఒకరంటే ఒకరికి గిట్టక కార్యకర్తలు సైతం గ్రూపులుగా విడిపోయారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న నేతలే కాకుండా.. శీతంశెట్టి వెంకటేశ్వర్లు, చిన్నం బాబు రమేష్ కూడా టీడీపీ ఛాన్స్ ఇస్తే పోటీకి సై అంటున్నారట. అయితే అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇస్తే వారే పార్టీ జెండా మోస్తారని.. మిగిలిన వాళ్లు దూరంగా ఉంటారని ప్రచారం మొదలైంది. గడిచిన 4 ఎన్నికల్లో ఓడినా.. ఇక్కడి నేతలు గుణపాఠం నేర్చుకోలేదన్న కామెంట్లూ వినిపిస్తున్నాయి. మరి.. రంపచోడవరం టీడీపీకి పార్టీ పెద్దలు చికిత్స చేస్తారో లేక నాన్చుతారో చూడాలి.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## గోదావరిలో ఇద్దరు మృతి

**భద్రాచలం**

గోదావరి నదిలో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతయారు. ఇద్దరు యువకులు వాసు,అక్బర్ మృతదేహాలు పోలీసుల సహాయ సహకారాలతో వెలికితీశారు. పట్టణ సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై మధు ప్రసాద్ నేతృత్వంలో కానిస్టేబుళ్లు కోటి,ఓదెలు స్వయంగా గోదావరి నదిలో దిగి మృతదేహాలు వెలికితీసారు.భద్రాచలంలోని అశోక్ నగర్, కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ ఎంపీ కాలనీ, జగదీష్ కాలనీకి చెందిన ఆరుగురు యువకులు ఆదివారం సాయంత్రం గోదావరి నదికి ఈతకు వెళ్లారు. భద్రాచలానికి ఎటపాక గ్రామానికి మధ్య ఉన్న గోదావరి నది వద్దకు ఈతకు వెళ్లారు. లోతులోకి దిగిన ఇద్దరు విద్యార్థులు గోదావరిలో గల్లంతవగా నలుగురు విద్యార్థులు ప్రాణాలతో క్షేమంగా బయటపడ్డారు. క్షేమంగా బయటపడిన యువకులు భయపడి రాత్రి అయిన తర్వాత విషయం చెప్పడంతో పోలీసులు స్థానికులు గోదావరి నది వద్దకు చేరుకున్నారు. మృతదేహాలు లభ్యం కావడంతో ఆ ప్రాంతమంతా మృతుల బంధువుల ఆర్తనాదాల తో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

## సామాజిక న్యాయమే న్యాయస్థానాల లక్ష్యం

**కాకినాడ**

సమాజంలో నెలకొన్న సాంఘిక అసమానతలను తొలగించడానికి న్యాయస్థానాలు కృషి చేస్తున్నాయని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. శేషాద్రి నగర్ లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకుని అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, పూర్తి ఉపాధి, లింగ సమానత్వం, సామాజిక శ్రేయస్సు, అందరికీ న్యాయం చేయడానికి గాను ప్రతి ఏట ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా ఇంకా ధనిక పేద వర్గాల మధ్య అసమానతలు కొనసాగుతున్నాయని అన్నారు. సమాజంలో ఏర్పడిన సామాజిక అసమానతలను తొలగించి తరతరాలుగా జరిగిన సామాజిక దురన్యాయాన్ని సరిదిద్దాలని అన్నారు. పేదరిక నిర్మూలన, అందరికీ చదువు, సమన్యాయం, గౌరవంగా పనిచేయగలిగే స్థితి కలగాలన్నారు. అన్యాయానికి గురైన నిస్సహాయులకు చేయూతనివ్వడానికి ప్రతి కోర్టులోను న్యాయ సేవాధికార సంస్థలు ఏర్పడ్డాయని అన్నారు. ఈ సంస్థల ద్వారా కిందిస్థాయి నుంచి సుప్రీంకోర్టు వరకు ఉచితంగా న్యాయ సహాయాన్ని పొందవచ్చు అని యనమల తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా?..ఎనిమిది మందికి గాయాలు

**నల్గొండ**

కూలీ ల ఆటో అదుపుతప్పి బోల్తా పడి ఎనిమిది మంది గాయపడ్డారు. నిడమనూరు మండలం వెంకట్ నగర్ వద్ద మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన 9 మంది మహిళా కూలీలు హాలియా వైపు ఆటోలో వెళ్తుండగా ఆటో అదుపు తప్పి ఒక్కసారిగా రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి పల్టీ కొట్టింది. అక్కడ పెద్ద పెద్ద రాళ్లు ఉండడంతో అందరూ గాయాలపాలయ్యారు. నలుగురి తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు అంబులెన్స్ లో మిర్యాలగూడ లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మిగతా వారిని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరు అందరూ పుచ్చకాయలు కోయడం కోసం కూలీ కి వెళ్తూ గాయపడ్డారు. సమాచారం అందుకున్న క్షతగాత్రుల కుటుంబ సభ్యులు ఆస్పత్రి చేరుకున్నారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ




**కాకినాడ**

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో' మీకోసం' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సువర్ణ రాజు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన దినసరి వేతనాన్ని సంపాదించే యువకులు సమాజానికి సేవ చేయాలి అనే లక్ష్యంతో' మీకోసం' స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి నిస్సహాయులకు చేయూత నివ్వడం అభినందనీయమన్నారు. గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ దినసరి వేతనంలో కొంత శాతాన్ని సమాజ సేవకు వె చ్చిస్తున్న యువత సేవా తత్పరత అభినందనీయమని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు పిల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ సంస్థ సభ్యులు గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న రోగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి నిత్యవసర సరుకులు అందజేస్తున్నారని తెలిపారు. అదే విధంగా క్షతగాత్రులకు అవసరమైన సమయంలో రక్తదానం కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రాఘవరావు, రేలంగి బాపిరాజు ,శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణలోకి రాని సెనగ మద్దతు ధర

**అనంతపురం:**

కనీస మద్దతు ధర కోసం పప్పుశనగ రైతులు ఎదురు చూస్తున్నారు. రబీలో సాగైన పంట నూర్పిడులు జరుగుతున్నా సేకరణ మాత్రం ప్రారంభం కాలేదు. దీంతో రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వారు అడిగిన ధరకే పంటను అమ్ముతున్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో నల్లరేగడి నేలలున్న ప్రాంతాల్లో పప్పుశనగ పంట పెద్దఎత్తున సాగవుతుంది. రబీలో 1.60 లక్షల ఎకరాలు సాగు చేశారు. అనంతపురం జిల్లా పరిధిలోనే 1.56 లక్షల ఎకరాల్లో పప్పుశనగ పంట సాగైంది. ఈ పంట ఇప్పుడు చేతికొచ్చి నూర్పిడిలు జరుగుతున్నాయి. ప్రతి పంటనూ కొనుగోలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు ప్రారంభించలేదు. రైతు భరోసా కేంద్రాల్లో పేర్ల నమోదు ప్రక్రియ మాత్రమే మొదలైంది. ఎప్పటి నుంచి సేకరణ ప్రారంభమవుతుందో తెలియక రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది.పప్పుశనగ పంటకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.5330 ఉంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ప్రయివేటు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నది క్వింటా రూ.4500 వరకు మాత్రమే ఉంది. కనీస మద్దతు ధర కంటే రూ.830 తక్కువ ధరకు రైతులు అమ్ముకోవాల్సిన వస్తోంది. పంట విత్తుకునే సమయంలో ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చిన ధరనే క్వింటా రూ.5200 ఉంది. సబ్సిడీ కాకుండా క్వింటా రూ.6100గా నిర్ణయించి రైతులకు ఇచ్చింది. ఇప్పుడు చూస్తే క్వింటా ధర రూ.4500 మాత్రమే ఉండటంతో ప్రభుత్వం తక్షణం మద్దతు ధరకు పప్పుశనగ కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసినా ఒక్కో రైతు నుంచి 25 క్వింటాళ్లు వరకు మాత్రమే పరిమితి ఉంది. ఆపైన పండిన పంటను రైతుల నుంచి కొనుగోళు చేయడం లేదు. దీంతో మూడు ఎకరాలపైనున్న రైతులు తక్కిన పంటను బయట అమ్ముకోవాల్సి వస్తోంది. ఎందుకంటే ఎకరానికి ఎనిమిది నుంచి తొమ్మిది క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. అంటే మూడు ఎకరాల రైతుకు పూరి స్థాయిలో పంట తొమ్మిది క్వింటాళ్లు వస్తే మూడు ఎకరాలకే 27 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఆపైన భూమి కలిగిన రైతులు బహిరంగ మార్కెట్పైనే ఆధారపడాల్సి వస్తుంది. తొమ్మిది ఎకరాల్లో పప్పుశనగ పంటను సాగు చేశాను. ఎకరానికి రూ.15 వేల వరకు ఖర్చు వచ్చింది. తొమ్మిది ఎకరాలకు కలిపి మొత్తం రూ.1.35 లక్షలు పెట్టుబడి వచ్చింది. వర్షాలతో దిగుబడి కొంత తగ్గినా మొత్తం 50 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ఇప్పుడు ఈ పంటను కొనేవారు లేరు. ప్రభుత్వం కొనుగోలు ఇంకా ప్రారంభించలేదు. కేవలం పేర్లు నమోదు మాత్రమే చేసుకుంటున్నారు. వారు ఎప్పుడు కొనుగోళ్లు ప్రారంభిస్తారో తెలియదు. బయట చూస్తే క్వింటా రూ.4500 వరకు మాత్రమే ధర ఉంది. ఏమి చేయాలో పాలుపోవడం లేదనిరైతులు వాపోతున్నారు

# మరో కాంగ్రెస్ నేత పాదయాత్ర...

**హైదరాబాద్ :**

త్వరలోనే తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వ్యూహాలకు ప్రతివ్యూహాలు.. కౌంటర్లకు రీకౌంటర్లు... విమర్శలకు ప్రతివిమర్శలు... అటు నుంచి సౌండ్... ఇటు నుంచి రీసౌండ్... సెటైర్లు.. సీరియస్ కామెంట్స్?ఇలా ఒక్కటి కాదు ఎన్నెన్నో సిత్రాలు చూసే టైం రాబోతుంది. ఇక ఇప్పట్నుంచే కార్యాచరణతో పాటు ఎన్నికలను ఎదుర్కొనే విషయంపై ప్రధాన పార్టీలు కసరత్తు చేసే పనిలో పడ్డాయి. ఎలాగైనా హ్యాట్రిక్ విక్టరీ కొట్టాలని బీఆర్ఎస్ చూస్తుంటే... మిషన్ 90 అంటూ కమలనాథులు కార్యాచరణం సిద్ధం చేసుకున్నారు. అయితే ఇప్పుడిప్పుడే లైన్ లోకి వస్తున్న తెలంగాణ కాంగ్రెస్ కూడా దూకుడు పెంచేసింది. దీంతో తెలంగాణ రా జ కీ య ం . . ర స వ త్త ర ం గా మారుతోంది.వచ్చే ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి చావోరేవోగా మారాయి. ఇప్పటికే పలు బై పోల్స్ లో ఢీలా పడిపోయిన హస్తం పార్టీ... ఈసారి ఎలాగైనా తెలంగాణను చేజిక్కించుకోవాలని చూస్తోంది. బీజేపీకి తెలంగాణలో సీన్ లేదని... బీఆర్ఎస్ ను కొట్టే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందంటూ గట్టిగా చెబుతూ ప్రజల్లోకి వెళ్తోంది. మొన్నటి వరకు అంతర్గత కుమ్ములాటలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ పార్టీ... ఇప్పుడిప్పుడే లైన్ లోకి వస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నారు. మేడారం నుంచి మొదలుపెట్టిన ఆయన... పలు నియోజకవర్గాల్లో పూర్తి చేశారు. ఇదిలా ఉంటే.... హస్తం పార్టీకి సంబంధించి మరో కీలక అప్డేట్ వచ్చేసింది. త్వరలోనే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కూడా పాదయాత్ర చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.హాత్ సే హాత్ జోడో యాత్ర పేరుతో రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తుండగా... భట్టి కూడా ఇదే పేరుతో పాదయాత్ర చేస్తారని తెలుస్తోంది. మార్చి తొలివారంలోనే ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారని... ఇందుకు బాసరను వేదిక చేసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొత్తం 35 నియోజకవర్గాల మీదుగా యాత్ర చేస్తారని తెలుస్తోంది. ఇప్పటికే గాంధీభవన్ వేదికగా ప్రాథమికంగా కసరత్తు పూర్తి చేశారని సమాచారం. దాదాపు 8 నుంచి 9 జిల్లాల మీదుగా పాదయాత్ర చేసి... ఖమ్మంలో ముగింపు సభను తలపెట్టేందుకు ప్లాన్ రెడ్డీ చేశారని తెలుస్తోంది.జోడో యాత్ర స్ఫూర్తిగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో హాథ్‌సే హాథ్ జోడో యాత్రలను పూర్తి చేయాలని హస్తం అధినాయకత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే రేవంత్ రెడ్డి ములుగు నుంచి పాదయాత్రను ప్రారంభించారు. అయితే రెండు నెలల కాలంలో మొత్తం 119 నియోజకవర్గాలను కవర్ చేయాలంటే ఇబ్బంది అవుతదన్న కారణంతోనే... భట్టి కూడా రంగంలోకి దిగుతున్నట్లు పార్టీ వర్గాల మేరకు తెలుస్తోంది. ఓ వైపు రేవంత్, మరోవైపు భట్టి ఆధ్వర్యంలో యాత్రలు చేయడం ద్వారా త్వరగా హాత్ సే హాథ్ జోడో ముగించవచ్చన్నదే అన్న యోచలో పార్టీ ఉన్నట్లు సమాచారం. హైకమాండ్ ఆదేశాలతో నేతల మధ్య సమన్వయంతోనే పాదయాత్రకు శ్రీకారం చుడుతారని పార్టీ వర్గాల మేరకు తెలుస్తోంది.మొత్తంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్న కసితో నేతలు ముందుకెళ్తున్నారు. వీరిద్దరి పాదయాత్రే కాదు... త్వరలోనే అదే పార్టీకి చెందిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి... కూడా బైక్ యాత్ర చేపట్టబోతున్నారు. ఆయన కూడా ప్రకటన చేశారు. మొత్తంగా టీ కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరిగా ప్రజాక్షేత్రంలోకి వస్తున్న వేళ... కేడర్ లో కొత్త జోష్ మొదలైంది.

# పక్కా ప్లాన్ తో శ్రీనివాస్ స్కెచ్

ఓ మహిళా వజ్రాల వ్యాపారి వద్ద డ్రైవర్ గా చేరాడు. ఆమె అందరికీ వజ్రాభరణాలు సరఫరా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్నాడు. ఈ క్రమంలోనే భారీ స్కెచ్ వేశాడు. ముందుగా భార్యను బెంగళూరుకు పంపించి.. ఆపై ఇద్దరు కుమారులను అన్న వద్ద ఉంచాడు. ఆపై నగరు సరఫరా చేసేందుకు వెళ్లిన సేల్స్ మెన్ తో వెళ్లిన అతగాడు... సదరు వ్యక్తి కారు దిగగానే కారులో ఉన్న వజ్రాభరణాలతో పరారయ్యాడు. అయితే కారులో ఉన్న వజ్రాభరణాల విలువ 7 కోట్లకు పైమాటే. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరికి జిల్లా కొవ్వూరుకు చెందిన 28 ఏళ్ల శ్రీనివాస్ కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మూడు నెలల కిందటే హైదరాబాద్ కువచ్చిన శ్రీనివాస్ ఎస్సార్ నగర్ సమీపంలోని సాయి హాస్టల్ లో ఉంటున్నాడు. ఈ క్రమంలోనే మాదాపూర్ లో మైహోం భూజ అపార్ట్ మెంట్స్ లో ఉండే ఓ మహిళా జ్యువెల్లరీ వ్యాపారి రాధిక వద్ద డ్రైవర్ గా పనిలో చేరాడు. నగరంలోని వివిధ నగల దుకాణం నుంచి వజ్రాభరణాలు కావాల్సిన వారికి రాధిక సరఫరా చేస్తూ ఉంటుంది రాధిక. రోజూ కారులో పెద్ద మెత్తంలో వజ్రాభరణాలు తరలిస్తుంటారు. అయితే విషయం గుర్తించిన శ్రీనివాస్ చోరీకి ప్లాన్ వేశాడు. అయితే మధురానగర్ కు చెందిన అనూషకు రూ.50 లక్షల విలువ చేసే వజ్రాభరణాలను ఇచ్చేందుకు సేల్స్ మెన్ అక్షయ్ తో కలిసి వచ్చిన శ్రీనివాస్.. పథకం ప్రకారమే నగలు ఉన్న కారుతో సహా ఉడాయించాడు.అక్షయ్ బయటకు వచ్చేసరికి శ్రీనివాస్ కనిపించక పోవడంతో మహిళా వ్యాపారికి తెలియజేశాడు. మోసపోయినట్లు గుర్తించిన వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రీనివాస్ ఉడాయించిన అరగంటలో కారు నంబరును అన్ని పోలీస్ స్టేషన్లకు పంపి గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీనివాస్ కారును ఎక్కడో వదిలి బైక్ పై పరారవుతున్నట్లు గుర్తించారు. శ్రీశైలం రోడ్డు కడ్తాల్ వరకు బైక్ పై శ్రీనివాస్ వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాదండోయ శ్రీనివాస్ చోరీకి ముందే పథకం వేసినట్లు తెలుస్తోంది. రెండు రోజుల ముందుగానే భార్యను బెంగళూరు పంపినట్లు పోలీసులు తెలిపారు. తన ఇద్దరు కుమారులను సోదరుల వద్ద వదిలాడు. తల్లిదండ్రులు మొత్తం కొవ్వూరులోనే ఉంటున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇటీవల తెలంగాణ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించిన చైన్ స్నాచర్లు వరంగల్ లో చిక్కారు. హైదరాబాద్ లో ఆరు చోట్ల స్నాచింగులు జరగడంతో తెలంగాణ పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. రైల్వే స్టేషన్లు, ఎయిర్ పోర్టుల్లో నిఘా పెంచారు. పోలీసులు ఊహించినట్టుగానే కేటుగాళ్లు రైళ్లో పారిపోయేందుకు యత్నించారు. అప్పటికే రైల్వే స్టేషన్లలో నిఘా పెంచడంతో వరంగల్ జిల్లా కాజీపేటలో సినీఫక్కీలో పట్టుకున్నారు. ఉప్పల్, నాచారం, ఓయూ, రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కంత్రీగాళ్లు వరుసగా స్నాచింగులకు పాల్పడ్డారు. రాంగోపాల్‌పేట్ రైల్వే స్టేషన్ సమీపంలో దుండగులు మహిళల మెడలోంచి బంగారు గొలుసులు తెంపుకెళ్లారు. వరుస చైన్ స్నాచింగులతో హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని ప్రజల్లో భయాందోళన నెలకొంది. స్నాచర్లను పట్టుకునేందుకు పోలీస్ బృందాలు రంగంలోకి దిగారు. చైన్ దొంగల కోసం హైదరాబాద్‌లోని అన్ని చోట్ల పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి ట్రైన్‌లో పారిపోతుండగా వరంగల్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. కాజీపేట రైల్వేస్టేషన్‌ను దొంగలను పట్టుకున్నారు

## నిధులు లేని పవర్ ఫైనాన్స్

**గుంటూరు :**

తీసుకున్న డిపాజిట్లను తిరిగి చెల్లిరచడంలో ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ విఫలమవుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అలాగే తప్పనిసరి పరిస్థితుల్లో అప్పు ఇచ్చినందుకు, ఆ నిధులు సజావుగా తిరిగి రాక ఇరధనశాఖ అల్లాడిపోతోరది. చివరకు వడ్డీ కూడా రాకపోవడంతో జెన్‌కో అధికారులు ఆరదోళన వ్యక్తం చేస్తున్నారు. వారంలో తిరిగిస్తామంటూ తీసుకున్న రూ.వంద కోట్లు, జెన్‌కో గ్రాట్యుటీ ట్రస్ట్ నురచి తీసుకున్న రూ.723 కోట్లు మొత్తం ఇరకా రావడం లేదని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనిపై ఇప్పటికే పలు దఫాలుగా లేఖలు రాసినట్లు ఒక సీనియర్ అధికారి చెప్పారు. గతేడాది నవంబరులో ఎపి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు జెన్‌కో రూ.వంద కోట్లను డిపాజిట్‌గా ఇచ్చిరది. ఈ నిధులను పిడి ఖాతాలోకి కూడా జమ చేశారు. ఈ మొత్తాన్ని వారం రోజుల్లో ఇస్తామని పిఎఫ్‌సి మురదుగా స్పష్టం చేసిరది. అయితే ఇప్పటివరకు ఆ నిధులు ఇవ్వలేదని జెన్‌కో అధికారులు చెబుతున్నారు. ఈ నిధులు వస్తే ఎన్‌టిటిపిసి స్టేజ్-5 పనులకు ఖర్చు చేయాల్సి ఉరటురదని వారంటున్నారు. ఈ మొత్తంపై ఇప్పటివరకు దాదాపు రూ.2 కోట్లు వడ్డీ కూడా రావాల్సి ఉరదని చెబుతున్నారు. వడ్డీల భారం పెరిగినా కూడా తారిఫ్‌లో మార్పులు చేసేరదుకు విద్యుత్ నియంత్రణ మండలి అరగీకరిరచడం లేదని జెన్‌కో అధికారులు వాపోతున్నారు.రాష్ట్ర విభజన జరగడానికి మురదు 2012లోనే రూ.1,787 కోట్ల బారడ్లను 9.57 శాతం వడ్డీతో ఎపిపిఎఫ్‌సి విడుదల చేసిరది. ఈ నిధులు పింఛను, గ్రాట్యుటీ ట్రస్టుకు సంబంధిరచినవి. విభజన అనంతరం ఈ మొత్తంలో రూ.723 కోట్లు రాష్ట్ర వాటాగా మిగిలిపోయాయి. దీనిపై వడ్డీని ఖచ్చితంగా పిఎఫ్‌సి చెల్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే గతేడాది సెప్టెరబరు నురచి వడ్డీగా రావాల్సిన రూ.52 కోట్లు ఇరకా రాలేదని, తెలంగాణ వాటాగా ఉన్న రూ.1,064 కోట్లలో కూడా బకాయిలు ఉన్నాయని అధికారులు అరటున్నారు. ఈ బకాయిల వల్ల సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు చెల్లిరచాల్సిన గ్రాట్యుటీ, ఇతర ఉద్యోగ విరమణ అనంతర ప్రయోజనాల చెల్లిరపులకు ఇబ్బరదులు కలుగుతున్నట్లు జెన్‌కో అధికారులు చెబుతున్నారు.


## యువకుడి మృతదేహం లభ్యం

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ లో ఓ యువకుడి శవం అనుమానాస్పద స్థితిలో పోలీసులకు లభ్యమైంది. మృతుడిని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హోతి కె గ్రామానికి చెందిన అక్షయ్ రాథోడ్(24)గా పోలీసులు గుర్తించారు.వీరు గత కొంతకాలంగా ఇక్కడ నివాసం ఉంటున్నారు. ఈయన మృతి చెందిన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన విషయాన్ని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలంలో దొరికిన సాక్ష్యాలను సేకరించి, హత్య కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## హైస్కూల్ లో దుండగుల బీభత్సం

**ఎన్టీఆర్**



ఇబ్రహీంపట్నం మండల హై స్కూల్ లో ఆదివారం రాత్రి గుర్తు తెలియను దుండగులు బీభత్సం చేశారు. తరగతి గదుల డోర్లు , కిటికీలు పగలగొట్టారు. రెండు రోజులు సెలవులు రావడంతో ఎవరూ గమనించలేదు. సోమవారం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు హెచ్ఎంకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఫిర్యాదు చేశారు. ఇది దొంగల పనా లేక కావాలని ఎవరైనా చేశారా అనే విషయం పోలీసుల విచారణలో తెలిసే అవకాశం ఉంది. విద్యార్థులు, ఉపాధ్యాయులకు సంబంధించి ఎంతో విలువైనా పత్రాలు, వస్తువులు ఉండటంతో ఇలాంటి సంఘటన జరగడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

## తారకరత్న మృతి చాలా బాధాకరం...

**హైదరాబాద్**

నటుడు తారకరత్న మృతి బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఉదయం ఫిల్మ్ చాంబర్ లో తారకరత్న పార్ధీవ దేహంపై మంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 20 వ ఏట చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టిన తారకరత్న 21 కి పైగా చిత్రాలలో నటించారని అన్నారు. తారకరత్న ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు

## తిరుమలలో మహిళ ఆత్మహత్య

**తిరుమల**

తిరుమల లో ఒక మహిళ ఆత్మహత్య చేసుకోవడం కలకం సృష్టించింది. వరాహస్వామి రెస్ట్ హౌస్ ఎదురుగా మరుగుదొడ్డిలో మహిళ ఆత్మహత్య చేసుకుంది. మరుగుదొడ్డిలో నిప్పంటించుకుని సజీవ దహనం అయింది. మృతురాలు విజయవాడకు చెందిన సుమతి (53) గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# మార్కెట్ రేట్లకు శివారు ప్లాట్లు

**హైదరాబాద్ :**

హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ నగర శివారులోని ప్లాట్లను మార్కెట్ రేటుకు విక్రయించనుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో హెచ్ఎండీఏ ప్లాట్లను ఆన్ లైన్ విధానంలో వేలం వేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్టీసీ వేలం ప్రక్రియను నిర్వహిస్తుంది. ధరలు అందుబాటులో ఉండడంతో మధ్యతరగతి ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు భూముల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. మూడు జిల్లాల పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో 39 ల్యాండ్ పార్సెల్స్ వేలం వేయనున్నారు. రంగారెడ్డి జిల్లాలో 10, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6, సంగారెడ్డి జిల్లాలో 23 ల్యాండ్ పార్సిల్స్ వేలంలో విక్రయానికి సిద్దంగా ఉంచారు. 121 గజాల నుంచి 10,164 గజాల వరకు స్థలాలను అందుబాటు ధరల్లో ఉంచారు. మార్చి 1న మొత్తం 39 ల్యాండ్ పార్సిల్స్ ను ఆన్ లైన్ వేలం ద్వారా విక్రయించడానికి హెచ్ఎండీఏ సిద్ధమైంది. అన్ని అనుమతులతో, ఎటువంటి చిక్కులు లేకుండా క్లియర్ టైటిల్ ఉన్న ల్యాండ్ పార్సెల్స్ వేలాని సిద్ధం చేసింది. ఈ స్థలాలను కొనుగోలు చేసిన వెంటనే నిర్మాణ అనుమతులు పొందడానికి అవకాశం ఉంటుంది. ఆన్ లైన్ వేలంలో పాల్గొనడానికి ఈనెల 27 సాయంత్రం ఐదు గంటల వరకు ఎంఎస్టీసీలో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. రిజిస్టర్ చేసుకున్న వారు ఫిబ్రవరి 28 సాయంత్రం 5 గంటల గడువు లోపు నిర్దేశించిన రుసుం చెల్లించాల్సి ఉంటుంది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలో 3, శేరిలింగంపల్లి మండలంలో 5, ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో 2 చోట్ల ల్యాండ్ పార్సెల్స్ వేలానికి సిద్ధం చేశారు. మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలంలో 4, ఘట్ కేసర్ మండలంలో 1, బాచుపల్లి మండలంలో ఒకటి చొప్పున ల్యాండ్ పార్సిల్స్ ఉండగా, సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలంలో 16, ఆర్సీ పురం మండలంలో 6, జిన్నారం మండలంలో 1 చొప్పున ల్యాండ్ పార్సిల్స్ ఆన్ లైన్ లో వేలం వేయనున్నారు. హెచ్ఎండీఏ వేలం వేస్తున్న ల్యాండ్ పార్సిల్స్ పై కొనుగోలుదారులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం నుంచి ప్రీ బిడ్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 21న రంగారెడ్డి జిల్లా ల్యాండ్ పార్సిల్స్ పై శేరిలింగంపల్లి జోనల్ ఆఫీసులో, 22వ తేదీన సంగారెడ్డి జిల్లా ల్యాండ్ పార్సిల్స్ పై ఆర్సీ పురంలోని లక్ష్మి గార్డెన్స్ లో, 23న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ల్యాండ్ పార్సిల్స్ పై ఉప్పల్ స్టేడియం వద్ద సర్కిల్ ఆఫీసులో ప్రీ బిడ్ సమావేశాలు నిర్వహించనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలోని ఖాళీ స్థలాలు కబ్జాలకు గురికాకుండా విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం అలాంటి స్థలాలను గుర్తించాలని హెచ్ఎండీఏని ఆదేశించింది. దీంతో అధికారులు హైదరాబాద్ జిల్లాతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ఖాళీ స్థలాలను గుర్తించారు. భూకబ్జాలు పెరిగిపోతుండడం, వాటిని తిరిగి సొంతం చేసుకునేందుకు కోర్టులో పోరాడాల్సి వస్తుండడంతో ప్రభుత్వం ఆ స్థలాల అమ్మకం ద్వారా ఆదాయం పెంచుకోవడమే మంచిదనే నిర్ణయానికి వచ్చింది ప్రభుత్వం. ఖాళీ స్థలాలను విక్రయించి సమస్యలకు చెక్ పెట్టాలని అనుకుంటున్నారు.

# జేఎన్టీయూలో డబుల్ డిగ్రీ

**హైదరాబాద్ :**

హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ ప్రారంభించిన డ్యూయెల్ డిగ్రీ ప్రోగ్రామ్ కి విశేష ఆదరణ లభిస్తోంది. రాష్ట్రంలోని విద్యార్థులే కాకుండా... దేశవ్యాప్తంగా ఇతర యూనివర్సిటీలు.. జేఎన్టియూ విధానంపై ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. బీటెక్, బీఫార్మసీ, బీబీఏ డాటా అనలిటిక్స్ ప్రోగ్రామ్ లతో కూడిన కోర్సులపై తమ విశ్వవిద్యాలయాల్లోనూ అందించేందుకు సిద్ధం అవుతున్నాయి. ఇందుకు జేఎన్టియూ హైదరాబాద్ సహకారం కోరుతున్నాయి. ఛత్తీస్ గఢ్ టెక్నికల్ యూనివర్సిటీ.. యూనివర్సిటీ ఆఫ్ లద్దాఖ్.. అరుణాచల్ విశ్వవిద్యాలయం డ్యూయెల్ డిగ్రీ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి. హైదరాబాద్ జేఎన్టియూ సహకారంతో.. ఆయా యూనివర్సిటీల్లో కోర్సులు ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టాయి. ఈ అంశంలో ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయి. దీని ప్రకారం... ఛత్తీస్ గఢ్, లద్దాఖ్, అరుణాచల్ యూనివర్సిటీలు .. జేఎన్టియూ సహాయంతో కోర్సులు నిర్వహిస్తాయి. ఎంచుకున్న స్ట్రీమ్ లో బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు... డ్యూయెల్ డిగ్రీని ఆయా యూనివర్సిటీలే అందిస్తాయి. బీబీఏ డాటా ఎనలిటిక్స్ డిగ్రీని మాత్రం హైదరాబాద్ జేఎన్టియూ అవార్డు చేస్తుంది. ఇందుకు కోసం ఛత్తీస్ గఢ్ యూనివర్సిటీ ఇప్పటికే జేఎన్టియూతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలో లద్దాఖ్, అరుణాచల్ యూనివర్సిటీలు ఎంఓయూ కుదుర్చుకోనున్నాయి. 2022-23 విద్యాసంవత్సరం నుంచి బీటెక్, బీఫార్మసీ, బీబీఏ డాటా ఎనలిటిక్స్ కోర్సుల్లో డ్యూయల్ డిగ్రీ విధానాన్ని ప్రారంభించింది..... హైదరాబాద్ జేఎన్టియూ. డ్యూయల్ డిగ్రీ పాలసీప్రకారం ఒక్కో కాలేజీకి 60 సీట్లు కేటాయించింది. కనీసం 20 శాతం మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్న కళాశాలలకు మాత్రమే డ్యూయల్ డిగ్రీ కోర్సుల నిర్వహణకు అనుమతి లభిస్తుంది. సిలబస్ లో 50 శాతం ఆన్ లైన్ ద్వారా బోధిస్తారు. మిగతా 50 శాతానికి ప్రత్యక్ష విధానంలో క్లాసులు నిర్వహిస్తారు. జేఎన్టియూ పరిధిలో 2, 3, 4 ఇయర్ చదవుతున్న విద్యార్థులే.. డ్యూయల్ డిగ్రీ కోర్సుల్లో చేరడానికి అర్హులు. ఏడాదికి రూ.60 వేల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అంటే మూడేళ్లకు గాను రూ.1.80 లక్షల ఫీజు చెల్లించాలి. దీంతో పాటు ప్రత్యేక ఫీజు కింద ఏటా రూ.5,500, పరీక్ష ఫీజు రూ.1,910(సెమిస్టర్కు రూ.955 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.డ్యూయల్ డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లు పొందిన వారు కనీసం మూడేళ్ల నుంచి గరిష్ఠంగా ఆరేళ్లలో కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈలోగా కోర్సు పూర్తి చేయకపోతే అడ్మిషన్ రద్దవుతుంది. డ్యూయల్ డిగ్రీ పూర్తి చేసిన వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు... ఆకర్షణీయమైన ప్యాకేజీలు లభిస్తాయి.

# రంబుల్ స్ట్రిప్స్ మాకొద్దు బాబోయ్!!

**హైదరాబాద్ :**

హైదరాబాద్ లో స్పీడ్ కంట్రోల్ లైన్స్ (రంబుల్ స్ట్రిప్స్) వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారాయి. నగరంలోని ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసిన ఈ లైన్స్ వాహనాలకే కాదు వాహనదారులకు కూడా ప్రమాదంగా మారాయి. తక్కువ మందంతో ఉన్నా ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి. ఈ గీతలపై వాహనాలు ప్రయాణించినప్పుడు వస్తున్న కుదుపులకు వాహనదారులకు ముఖ్యంగా వెన్నుముక సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. స్పీడ్ కంట్రోల్, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాల్లో వేసినప్పటికీ వీటి వల్ల వాహనదారులు మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటిని తొలగించాలని వాహన దారులు జీహెచ్ఎంసీకి విజ్ఞప్తి చేస్తున్నారు. సోషల్ మీడియాలో మంత్రి కేటీఆర్ ను టాగ్ చేస్తూ ట్వీట్లు చేస్తున్నారు. డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇండియా తన ట్విట్టర్ ఖాతాలో ఓ వీడియోను పోస్టు చేసింది. స్పీ?డ్ కంట్రోల్ లైన్లతో వాహనదారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటిని తొలగించాలని కోరింది. జీహెచ్ఎంసీ, మంత్రి కేటీఆర్ ను టాగ్ చేసి ట్వీట్ చేసింది. దీనిపై స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు ఏ ఏరియాలో సమస్య ఉందో చెప్పండి తొలగిస్తామని రిప్లై ఇచ్చారు. ఈ లైన్లపై ట్వీట్ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ తమ అభిప్రాయాలు చెబుతున్నారు. ఓ హైదరాబాదీ ఇలా ట్వీట్ చేశారు. 'దయచేసి హైదరాబాద్ నగరంలో వేసిన లైన్లన్నిటిని వెంటనే తొలగించవలసిందిగా కోరుచున్నాం. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం. మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందికర విషయం. దయచేసి సమీక్షించి లైన్లను వెంటనే తొలగించండి.' అని ట్వీట్ చేశారు. వీటితో హైదరాబాద్ గల్లీల్లో అనధికారంగా వేస్తున్న స్పీడ్ బ్రేకర్స్ తో కూడా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని వాహనదారులు ట్వీట్లు చేస్తున్నారు. ఈ లైన్లపై మరో వ్యక్తి స్పందిస్తూ.. "చావు వస్తుంది ఈ గీతలతో, రోజు నడుమునొస్తుంది రా బాబు, మీకు చేతులు జోడించి మొక్కుతున్నా దయచేసి వెంటనే వీటిని తొలగించండి. వెన్నునొప్పి భరించలేక రోజు డోలో టాబ్లెట్ వేసుకుంటున్నాను. అన్న ఇది నిజం. ఇష్యూపై స్పందించి మీరు చాలా మంచి పని చేశారు. కేటీఆర్ సర్ దయచేసి చర్యలు తీసుకోండి" అని ట్వీట్ చేశారు. రంబుల్ స్ట్రిప్స్ ( స్లీపర్ లైన్‌లు లేదా అలర్ట్ స్ట్రిప్స్ )పై వాహనాలు ప్రయాణించినప్పుడు ఓ రకమైన శబ్దం వస్తుంది. దీంతో వాహనదారులు అలెర్ట్ అయి స్పీడ్ తగ్గించడం చేస్తారు. ఈ ఉద్దేశంతో వీటిని జాతీయ రహదారులు, వాహనాలు వేగంగా తిరిగే మార్గాల్లో ఏర్పాటు చేస్తారు. నగర రోడ్లపై అకస్మాత్తుగా రంబుల్ స్ట్రిప్స్ పెరగడం ప్రయాణికులకు సమస్యగా మారింది. ఓవర్ స్పీడ్‌ను నివారించడమే రంబుల స్ట్రిప్స్ ఉద్దేశం అయితే వీటి వల్ల వాహనదారులకు కొత్త చిక్కువచ్చింది. వాహనాలను వీటిపై పోనిచ్చినప్పుడు వస్తున్న జర్క్ లతో వాహనాలు తొందరగా రిపేర్ అవుతున్నాయని, అలాగే చోదకులకు వెన్నుముక సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. వీటి వల్ల వీపుపై మాత్రమే కాదు, మెడపై కూడా ప్రభావం ఉంటుందని వాహనదారులు అంటున్నారు. స్ట్రిప్స్ వల్ల కలిగే కుదుపులు చాలా తీవ్రమైన దీర్ఘకాలిక నొప్పికి దారితీయవచ్చని వైద్యులు అంటున్నారు. వృద్ధుల విషయంలో లేదా బలహీనమైన ఎముకలు ఉన్నవారిలో, కుదుపులు మరింత ప్రభావాన్ని కలిగిస్తాయి. ఇలాంటి స్ట్రిప్స్‌కి పదేపదే ప్రయాణించే వ్యక్తులతో సయాటిక్ పెయిన్ వస్తుందంటున్నారు.

# ఎమ్మెల్యే సాయన్న పార్థివ దేహానికి నివాళి

**హైదరాబాద్**



కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న పార్థివ దేహానికి శాసన సభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అక్కడే మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే సాయన్న మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. సాయన్న నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులు అని,హైదరాబాద్ లో బ్యాంకు ఉద్యోగిగా సేవలందించి ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చి కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా 5పర్యాయాలు ఇక్కడి ప్రజలకు సేవలందించారు అని గుర్తు చేశారు. ఆయన రాజకీయాల్లో వివాదరహితుడిగా, నిరాడంబరుడు గా నిలిచిన వ్యక్తి అన్నారు. 5 సార్లు ఎమ్మెల్యేగా ఉన్న ఎన్నడూ అధికార దర్పం ప్రదర్శించలేదని కొనియాడారు. తాను ఎప్పుడు కలిసిన మనం నిజామాబాద్ వాళ్లం అని గుర్తు చేసే వారని అన్నారు. సాయన్న నిజమైన అంబేద్కరిస్ట్ అని ఆయన ఆశయ స్ఫూర్తి కొనసాగిస్తామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు యావత్ నిజామాబాద్ జిల్లా ప్రజల పక్షాన ప్రగాఢ సానుభూతి,సంతాపం వ్యక్తం చేశారు.

# ఎన్నారై సంబంధాలతో జరాభద్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 20, (న్యూస్ పల్స్)

ఎన్నారై సంబంధాలు, సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సంబంధాలకు ప్రత్యేకమైన డిమాండ్ ఉందని తెలిసిందే. ప్రస్తుతం ఎన్నారైలను వివాహం చేసుకునే వారి సంఖ్య పెరిగిపోయింది. అయితే ఎన్నారైలను మ్యారేజ్ చేసుకుంటున్న యువతి, యువకులు కొన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. వరుడు లేక వధువుకు సంబంధించిన వివరాలు, వారి కుటుంబసభ్యులు, అడ్రస్ సహా జీవిత భాగస్వామికి సంబంధించిన కొన్ని కీలక డాక్యుమెంట్స్ పెళ్లికి ముందే సేకరించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మీ వివాహం ఎన్నారైతో జరుగుతుందా అయితే మీ తల్లిదండ్రులు కచ్చితంగా ఈ డాక్యుమెంట్స్ కలెక్ట్ చేసుకోవాలని సైబరాబాద్ పోలీసులు అలర్ట్ చేశారు. ఈ మేరకు కొన్ని పత్రాల వివరాలను ట్వీట్ చేశారు.ఎన్నారైని వివాహం చేసుకుంటున్నారా అయిదే ఇది తెలుసుకోండి అంటూ సైబరాబాద్ పోలీసులు కొన్ని వివరాలతో ఓ వీడియో షేర్ చేశారు. ఎన్నారైని పెళ్లి చేసుకోబోయే వధువు లేక వరుడుతో పాటు వారి తల్లిదండ్రులు.. కాబోయే అల్లుడు లేక కోడలుకు సంబంధించి వీసా, పాస్ పార్ట్, సోషల్ సెక్యూరిటీ నెంబర్, గత మూడేళ్లుగా చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలు, విదేశాలలో నివాసం ఉంటున్న ప్రాంతానికి చెందిన అడ్రస్ ప్రూఫ్ లాంటివి కచ్చితంగా పెళ్లికి ముందే తీసిపెట్టుకోవాలని సైబరాబాద్ పోలీసులు అలర్ట్ చేశారు. ఎన్నారైలను వివాహం చేసుకుని భవిష్యత్తులో ఇబ్బందులు పడకూడదని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇలాంటి డాక్యుమెంట్స్ సేకరించి మీ వద్ద ఉంచుకోవాలని ఎన్నారై మ్యారేజ్ చేసుకునే వారికి సూచించారు.తిరుపతికి చెందిన కొమ్మినేని లోకయ్య నాయుడు, పద్మజల కుమారుడు సిద్దేశ్వర్ అమెరికాలో స్థిర పడ్డాడు. అతడికి 2014లో గూడూరుకు చెందిన ఓలేటి సోనీని ఇచ్చి వివాహం చేశారు. వివాహం అనంతరం భార్య సోనీని అమెరికాకు తీసుకెళ్లాడు సిద్దేశ్వర్. 2015లో సోనీ మగా శిశువుకు జన్మనిచ్చింది. తర్వాత ఇండియాకు



వచ్చినప్పుడు సోనీని అమ్మగారి ఇంటికి పంపాడు సిద్దేశ్వర్.. ఇండియాకి వచ్చిన కొన్నాళ్ళు బాగానే మాట్లాడమే కాకుండా, వీడియో కాల్స్ తో కొడుకు, భార్యపై ఆప్యాయత చూపేవాడు. అదనపు కట్నం కోసం వేధించగా.. పెళ్లి సమయంలో కేజీ బంగారం, 10 కేజీల వెండి, 12 లక్షల నగదు ఇచ్చారు, 50 లక్షలు పెట్టి పెళ్లి చేస్తే ఇంకా ఏం అడగమంటావ్ అని సోనీ ఎదురు తిరిగింది. రెండో పెళ్లికి ఏర్పాట్లు చేసుకుంటుంటుండగా ఆమె, తన తల్లిదండ్రులతో కలిసి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. ఎన్నారై సంబంధాల విషయంలో ఎంత అప్రమత్తంగా ఉండాలో చాటే ఘటన రంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. నిశ్చితార్థం జరిగిన అనంతరం యువకుడు ప్రవర్తించిన తీరును తట్టుకోలేక యువతి తీవ్ర ఒత్తిడికి లోనై ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మొదట్లో అంతా బాగున్నా, కట్న కానుకల విషయంలో కుదరక పెళ్లి సంబంధం క్యాన్సల్ కావడంతో ఎన్నారై కార్తీక్ తన నిజస్వరూపం బయటపెట్టాడు. తన వద్ద వీడియోలు ఉన్నాయని సోషల్ మీడియా ద్వారా వేధింపులకు పాల్పడటంతో యువతి ఆత్మహత్య చేసుకుంది. ఇలాంటి ఎన్నో ఘటనలతో పోలీసులు ఎన్నారై సంబంధాలపట్ల జాగ్రత్తలు సూచించారు.

# విచారణకు రండి

**కౌశిక్ రెడ్డికి మహిళా కమిషన్ నోటీసులు**

**హైదరాబాద్ :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి జాతీయ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌పై ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఇటీవల చేసిన అవమానకర వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ వివరణ కోరింది. ఫిబ్రవరి 21 తేదీ ఉదయం 11:30 గంటలకు జరగనున్న విచారణకు కౌశిక్ రెడ్డి స్వయంగా హాజరు కావాలని అధికార పార్టీ ఎమ్మెల్సీకి పంపిన నోటీసులో జాతీయ మహిళా కమిషన్ ఆదేశించింది. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డికి ఫిబ్రవరి 14 తేదీన జాతీయ మహిళా కమిషన్ నోటీసులు పంపింది. శాసనసభ, శాసన మండలిలో సభ్యులు పాస్ చేసిన బిల్లుల ఫైళ్లను ఇప్పటిదాకా గవర్నర్ తమిళిసై ఎందుకు క్లియర్ చేయడం లేదంటూ ప్రశ్నిస్తూ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. జమ్మికుంటలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న కౌశిక్ రెడ్డి గవర్నర్ కొన్ని బిల్లులకు ఆమోదం తెలపకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ బిల్లులు ఎందుకు దాచిపెడుతున్నారు, గవర్నర్ తీరు సరిగాలేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిని సుమోటోగా తీసుకుని జాతీయ మహిళా కమిషన్ ఎమ్మెల్సీకి నోటీసులు ఇచ్చింది. అసలే తెలంగాణ ప్రభుత్వానికి, గవర్నర్ తమిళిసైకి మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయి. గవర్నర్ ప్రోటోకాల్ వివాదానికి సైతం ప్రభుత్వంతో సఖ్యత లేకపోవడమే కారణమని వినిపించింది. ఈ క్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసైపై అధికార పార్టీ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఎమ్మెల్సీ అయి ఉండి గవర్నర్ పదవిని అవమానించడం, మహిళ అనే గౌరవం కూడా లేకుండా ఆ హోదాను కించపరిచేలా కౌశిక్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ మొదలైంది. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. గత నెల చివర్లో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కౌశిక్ రెడ్డిపై బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. మహిళా గవర్నర్ ను అగౌరవపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ నేతల ఫిర్యాదులు, ఆరోపణలు, మహిళా సంఘాల డిమాండ్లతో జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. గవర్నర్ తమిళిసైపై చేసిన వ్యాఖ్యలను సీరియస్ గా తీసుకున్న కమిషన్ నోటీసులిచ్చింది. నేరుగా విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని ఆదేశించింది.రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున హుజూరాబాద్ నుంచి పోటీ చేసే అభ్యర్థిని తానే అని ఎమ్మెల్సీ పాడి కౌషిక్ రెడ్డి చెప్పారు. మంత్రి కేటీఆర్ కూడా మంగళవారం రోజు ఈ విషయం స్పష్టం చేశారన్నారు. కరీంనగర్ లో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర గవర్నర్ ఢిల్లీ నుంచి వచ్చే ఆదేశాలకు అనుగుణంగా నడిస్తే తాము సహించేది లేదని అన్నారు. మహిళలు అంటే తనకు చాలా గౌరవం అని... అయితే గవర్నర్ తీరు వల్లే ఇలా స్పందించాల్సి వస్తోందని చెప్పారు. శాసన సభలో ఆమోదం పొందిన రాష్ట్ర అభివృద్ధి బిల్లులను ఆపడంతో కడుపు మండి మాత్రమే విమర్శలు చేశానని వివరించారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## మున్సిపల్ స్పందనకు ఒకే ఒక్క అర్జీ

**నంద్యాల**

వివిధ సమస్యల పరిష్కారం కోసం స్పందన ద్వారా ప్రజల నుంచి అందే వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సకాలంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారి యన్ నరసింహ మూర్తి తెలిపారు . పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో పట్టణంలో ఉన్న ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఆయన వినతులు స్వీకరించేందుకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉన్నామని చెప్పారు. టిడ్కో గృహాల కొరకు 1.ఆర్జీ మాత్రమే వచ్చినదని టౌన్ ప్లానింగ్ అధికారి యన్ నరసింహ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో . ఆర్ ఓ వర ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ వజ్రా మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల సేవ పల్లకి ఊరేగింపు

**బ్రాహ్మణ కొట్కూరు**

శ్రీ భోగేశ్వర స్వామి ఆలయము నుండి, శివపార్వతుల సేవ పల్లకి ఊరేగింపు, కార్యక్రమాన్ని భజరంగ్ దళ్ సేవా సమితి వారు భారీ ఎత్తున నిర్వహించారు .స్వామివారి సేవ పల్లకి పురవీధులలో ఆట్టహసంగా కొనసాగింది. గ్రామ ప్రజలు శివపార్వతులకు హారతులిచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ పల్లకి సేవలో భజరంగ్ దళ్ సేవా సమితి అధ్యక్షుడు. జంధ్యాల సురేష్ శర్మ, అలాగే సేవా సమితి కార్యకర్తలు సంధ్య వెంకటేష్, కురువ సుధాకర్, వడ్డే పుల్లన్న, మంగలి రవీంద్ర, చాకలి మల్లి,చాకలి వినోద్, గ్రామ పెద్దలు గోరంట్ల నరేంద్ర శెట్టి, ఆంజనేయ స్వామి గుడి పూజారి ఏ. రామనారాయణ మరియు రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ జంగం సూర్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు. శివపార్వతుల సేవా పల్లకిని చూడటానికి గ్రామ ప్రజలు తండోప తండాలుగా, తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మోడల్ స్కూల్ లో సిబ్బంది కొరత

**పత్తికొండ**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉన్నత విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారు మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేసింది పత్తికొండ పట్టణంలో ఏపీ మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేసింది మోడల్ స్కూల్ లలో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు సుమారు 700 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు విద్యార్థులకు ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మోడల్ స్కూల్లో సరైన సదుపాయాలు లేక ఉపాధ్యాయులు సరైన సమయానికి రావడం లేదని తల్లిదండ్రుల నుంచి విమర్శలను వినిపిస్తున్నాయి మోడల్ స్కూల్లో బయాలజీ మ్యాథమెటిక్స్ బాటని లెక్చలర్ లేక విద్యార్థులు చదువుకు దూరమై పరీక్షల్లో ఉత్తీర్ణత తప్పే తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## షిర్డీ, కాకినాడ ఎక్స్ ప్రెస్ లో దొంగల బీభత్సం

**నాందేడ్**

మహారాష్ట్రలోని పర్భణి స్టేషన్ శివారులో షిర్డీ, కాకినాడ ఎక్స్ ప్రెస్ సిగ్నల్ కోసం ఆగగా. ఇదే అదనుగా భావించిన దుండగులు బోగీలోకి ప్రవేశించారు. ప్రయాణికులను బెదిరించి, మహిళ మెడలోని గొలుసులు కొట్టేశారు. ఎస్ 2 నుంచి ఎస్ 11 వరకు మహిళలే టార్గెట్గా దోపిడీ చేశారు. 30 మంది ప్రయాణికుల నుంచి బంగారం దోచుకెళ్లారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ పర్భణి స్టేషన్లో ఆర్పీఎఫ్కు ఫిర్యాదు చేశారు. దొంగలను పట్టుకోవాలని కోరారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ?

**అన్నమయ్య జిల్లా:**

పీలేరు పట్టణ శివారు ప్రభుత్వ సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాల దగ్గర ఏదెరెదురుగా వస్తున్నరెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలం చేరుకున్న పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి జరిగిన ప్రమాదం పై దర్యాప్తు చేపట్టారు. గాయాలతో బైట పడ్డ క్షతగాత్రుడిని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పీలేరు కు చెందిన మృతుడు వెంకటేష్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్**

పాతబస్తీలో నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టయింది. పక్కా సమాచారంతో సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ కరెన్సీ ప్రింటింగ్ చేస్తున్న ఆఫీసుపై దాడులు చేపట్టారు. రూ.30 లక్షల నకిలీ కరెన్సీ నోట్లతో పాటు ప్రింటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహిళతో సహా ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత కొంతకాలంగా నకిలీ కరెన్సీ ప్రింటింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో నకిలీ కరెన్సీ ముఠాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కరెన్సీ తయారీకి ఉపయోగించిన ప్రింటర్, పేపర్, కలర్ బాక్సులు స్వాధీనం చేసుకున్నారు.

# కేసి కెనాల్, ఎల్ ఎల్ సి, హెచ్ ఎల్ సి, ఆర్ డి ఎస్ ను కాపాడండి

### ఈ నెల 28 న చలో ఆదోనిని విజయవంతం చేయండి

**నంద్యాల**



కర్ణాటక రాష్టంలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టును అడ్డుకోవాలని, రాయలసీమ ఎడారిగా మారకుండా కాపాడాలని, తుంగభద్రనది నుండి రాయలసీమకు హక్కుగా రావాల్సిన నికరజలాలు సక్రమంగా అందేలా చేయాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డి, గోపాల్ యాదవ్, గాలి రవిరాజ్, శ్రీలక్ష్మి లు డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల శంకరాస్ డిగ్రీ కళాశాలలో నందకుమార్ యాదవ్ అధ్యక్షతన రాయలసీమ స్టీరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నికర జలాలు కేటాయించిన రాయలసీమ ప్రాజెక్టులకు అర కొర నిధులు కేటాయిస్తూ నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయకుండా దశాబ్దాలుగా ప్రభుత్వం, పాలకులు మోసం చేస్తున్నారు, ప్రాజెక్టుల నుంచి కూడా పూర్తిగా నికర జలాలు వాడుకోలేని దుస్థితి నెలకొల్పాదని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగభద్ర నదిలో నీళ్లు ఉన్న విషయం ప్రభుత్వ లెక్కలే తెలియజేస్తున్నాయి. ఏడాదికి సగటున 143 టీయమ్ సీ ల తుంగభద్ర నీరు సుంకేసుల ఆనకట్టదాటి కృష్ణానదిలో కలిసి శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ దాటి సుమారు 500 టి యమ్ సీ లకు పైగా కృష్ణానది నీరు రాయలసీమకు దక్కకుండా నిరూపయోగంగా సముద్రంలో కలుస్తున్నా పాలకుల్లో చలనం కూడా లేదన్నారు. రాయలసీమ సమాజమంతా పార్టీలకతీతంగా ఒక్కటై రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వాన ఈ ఫిబ్రవరి 25 వ తేదీ ఖీఆా నుండి ఆదోని వరకు జరిగే రాయలసీమ రైతు ప్రజాపాద యాత్ర, ఫిబ్రవరి 28 వ తేదీన ఆదోని లో జరిగే ×రాయలసీమ ప్రజా ప్రదర్శన విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యులు శివ ప్రసాద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆర్. నరసింహ యాదవ్, అంబటి బాలస్వామి రెడ్డి, శ్రీనివాసులు, జి. నాగన్న, జి. మహేశ్వరరెడ్డి, పి. వేణుగోపాలయ్య, శివ దస్తగిరి, సూర్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొని చలో ఆదోని ప్రచార కరపత్రాలు విడుదల చేసి పంపిణి చేశారు

# వాలంటీర్ల లో టీడీపీ సానుభూతిపరులు ఉంటే తక్షణమే తొలగిస్తాం

### ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్

**ఎన్టీఆర్ జిల్లా :**



మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్ల లో టీడీపీ సానుభూతిపరులు ఉంటే వారిని తక్షణమే తొలగిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన సమయంలో టీడీపీ సానుభూతిపరులకు కూడా వాలంటీర్లుగా అవకాశం కల్పించామన్నారు. వారు మారతారేమోనని వేచిచూశామన్నారు. కానీ వారిలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. కొంతమంది మారారని, మరికొంతమది మారలేదన్నారు. అటువంటివారిని సొంత నాయకులు గుర్తించి.. చెబితే వెంటనే వారిని తొలగిస్తామని వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నిన్న (ఆదివారం) కొండపల్లిలో గృహసారథులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు అనుబంధంగా ఉంటూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి ఆనాడు జగన్ ఈ వాలంటీర్లను ఏర్పాటు చేశారు.అయితే గత కొంతకాలంగా మంత్రులు, ఎమ్మెల్యేలు.. వాలంటీర్లను కార్యకర్తలుగా చూస్తున్నారు. ఎవరు ప్రభుత్వాన్ని ప్రశ్నించినా.. వారిని వెంటనే తొలగించాలని చెబుతున్నారు. మంత్రులు గతంలో చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఇప్పుడు తాజాగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నేరుగా సమావేశంలో వాలంటీర్లలో కొంతమంది టీడీపీ సానుభూతిపరులు ఉన్నారని, అలాంటివారిని వెంటనే తొలగిస్తామని ప్రకటించారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. వాలంటీర్లకు ప్రభుత్వ సొమ్ముతో జీతాలు ఇస్తున్నారు. కానీ మంత్రులు, ఎమ్మెల్యేలు వారిని పార్టీ కార్యకర్తలుగా చూస్తున్నారు. పార్టీ కోసమే పనిచేయాలని, లేకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.మరోవైపు వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా గృహసారధులను నియమిస్తూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. వాలంటీర్లపై పెత్తనం చేసేందుకు గృహసారధులను నియమించినట్లు వైకాపా నాయకుల ంచెబుతున్నారు. దీనిపై కొంతమంది వాలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గృహసారధుల వ్యవస్థ పూర్తి స్థాయిలో వచ్చిన తర్వాత వాలంటీర్ల పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

**కాకినాడ**




ఉత్తరాంధ్ర, రాయలసీమ పట్టభద్రులు ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం పాల్పడుతున్న ఎస్ఈసిఆర్టీ కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ విసీ పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి లను విధుల నుంచి తొలగించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో బాల చెరువు సెంటర్లో పి. ఆర్ జూనియర్ కాలేజ్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి జి.దినేష్ కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనమండలి ఎన్నికలు నోటిఫికేషన్ ఎన్నికల నిబంధనలు ప్రారంభమైందని అన్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటూ ఎన్నికల నిబంధనవాళిని తుంగలో తొక్కుతున్న ఆర్జెడి ప్రతాపరెడ్డిని, ఆంధ్ర యూనివర్సిటీ వి.సీ పీ.వీ.జి.డి ప్రసాద్ రెడ్డి ని విధులు నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేసేవారిగా ఉండాలని అధికారంలో ఉన్న ప్రభుత్వానికి, పార్టీకి సేవ చేస్తున్నారని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికలవేళ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఈసిఆర్టీ కడప ఆర్జెడి ప్రతాపరెడ్డిని ఆగమేఘాల మీద కడప జిల్లాకు తీసుకురావడం జరిగిందని,దానికి కారణం కేవలం ఎన్నికల లబ్ధి కోసమే ప్రతాపరెడ్డిని రాయలసీమ జిల్లాలకు కేటాయించడం జరిగింది అని విమర్శించారు. ఆంధ్ర యూనివర్సిటీ విసీగా ఉన్న పీ వీ ప్రసాద్ రెడ్డి ఇప్పటికే విసి పదవీకాలం ముగిసిపోయిన రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర యూనివర్సిటీ విసి గా మరొక్కసారి నియమించడం కారణం ఎన్నికల లబ్ది పొందాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు.కడప లో ప్రతాప్ రెడ్డి చేస్తున్న అరాచకాలు పై ఇప్పటికే ప్రశ్నింస్తుందగా,నిన్న విశాఖపట్నం లో ఒక ప్రైవేటు హోటల్ లో విసి ప్రసాద్ రెడ్డి ప్రైవేటు డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ లతో ఎన్నికల ప్రచారం కోసం సమావేశం నిర్వహించడం దారుణం అనీ అన్నారు.ఈ సమావేశానికీ వైసీపీ నాయకులు హాజరయ్యారు అని అన్నారు. కావున ఎన్నికల నిబంధన వాలీని అధికారం దుర్వినియోగాన్ని పాల్పడిన ఇద్దరిని కూడా విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు,ఖళీ కళాశాల నాయకులు కృప, మహి, జాను, రాజేష్,రాజ్ కుమార్, ప్రణయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కంచె తగిలి పులి మృతి

**ఒంగోలు**

పుల్లలచెరువు మండలం అక్కపాలెం అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 10న ఎర్రగొండపాలెం ఫారెస్ట్ రేంజ్ అధికారి నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది ఆడపులి పాదముద్రలను గుర్తించారు. దీంతో పులి ఆచూకీని తెలుసుకునేందుకు అదే రోజు ట్రాప్ కెమెరాలు అమర్చారు. పులి సంచారం గురించి సమీప ప్రాంతాల ప్రజలకు తెలియజేస్తూ ఆరుబయట ఎవరూ నిద్రపోవద్దని హెచ్చరికలు జారీ చేస్తూ విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అయితే, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పంటలను కాపాడుకునేందుకు పొలం చుట్టూ రైతులు వేసిన కంచె తగిలి పులి మరణించింది. గమనించిన కొందరు పులి మాంసాన్ని వండుకుని తినేసినట్టు ప్రచారం జరుగుతోంది. పులిగోళ్ల పంపకాల విషయంలో వారి మధ్య తేడాలు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది.
పులి మాంసాన్ని వండుకున్న వారంతా దాని చర్మాన్ని సమీపంలోని బావిలో పడేసినట్టు అనుమానిస్తున్నారు. పులి మాంసాన్ని వండుకుని తిన్నట్టుగా భావిస్తున్న 12 మందిని గుర్తించారు. మూడు రోజుల క్రితం వీరిలో ఇద్దరిని ఎర్రగొండపాలెంలోని కార్యాలయానికి పిలిపించి రహస్యంగా విచారించారు. కాగా తల్లి కోసం రెండు పులి కూనలు వెతుకుతుండడం ట్రాప్ కెమెరాల్లో రికార్డయింది.

## కాంగ్రెస్ వార్ రూమ్ కేసు విచారణ

**హైదరాబాద్**

కాంగ్రెస్ వార్ రూం కేస్ పై సోమవారం హైకోర్టు లో విచారణ జరిగింది. ముగ్గురు కాంగ్రెస్ వార్ రూం కార్యకర్తల్ని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని కోర్టుకు న్యాయవాది విన్నవించారు. వారికి 20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కోర్ట్ ను పిటిషనర్ న్యాయవాదికోరారు. ప్రభుత్వానికి కి కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా వేసింది.

## బైకు దొంగ అరెస్టు

**కాకినాడ**

మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్నదొంగను కాకినాడ జిల్లా పోలీసుల అరెస్టు చేసారు. అతడినుంచి 15 లక్షల రూపాయల విలువైన 28 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు.
ముద్దాయి ను పట్టుకొని చోరీ సొత్తు రికవరీ చేయడంలో చురుకైన పాత్ర పోషించిన కాకినాడ సి.సి.ఎస్. డి.ఎస్.పి. ఎస్. రాంబాబు, సి.సి.ఎస్ సబ్-ఇన్స్పెక్టర్లు టి. క్రాంతికుమార్, పి.వి.ఆర్. మూర్తి, ఎ.ఎస్.ఐ.లు కే. గోవిందు, మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## నగరం నడిబొడ్డున భారీ చోరీ

**గుంటూరు**

గుంటూరు లోని . లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి రాధాకృష్ణ థియేటర్ సమీపంలో 3 షాపులు పగలగొట్టి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. వారం రోజుల క్రిందట పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కాకాని రోడ్డులోని మణిపురం బ్రిడ్జి వద్ద చికెన్ కబాబ్ తోపుడు బండి, కిల్లిషాప్, స్వీట్ బంకు పగులగొట్టి చోరీ చేశారు, ఇంతవరకు బాధితుల వద్ద ఫిర్యాదు కూడా తీసుకున్న సంఘటన కూడా జరగలేదు. క్రైమ్ పోలీసులు పనిచేస్తే దొంగతనాలు గుంటూరు నగరంలో జరగవని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

## టీడీపీ నేత ఇంటిపై దాడి

**గన్నవరం**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న ఇంటి పైకి గుర్తు తెలియని వ్యక్తులు దాడికి దిగారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ లో దొంతు చిన్న ఇంటి పైకి కర్రలతో దాడికి వెళ్ళినట్లు సమాచారం. అయితే దుండగులు వైకాపా కు చెందిన వాళ్లని చిన్నా భార్య రాణి ఆరో?పించారు. ఆదివారం ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే వంశీని ఉద్దేశించి మాట్లాడటంతో దొంతు చిన్న ఇంటి పై దాడి జరిగినట్లు సమాచారం. 30 మంది యువకులు కర్రలతో దొంతు చిన్న ఇంటిని ముట్టడి చేసారని ఆమె ఆరోపించారు.
భయంతో దొంతు చిన్న భార్య రాణి మీడియాతో మాట్లాడారు. బూతులు పురాణంతో ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె ఆరోపించారు. ఇంటిలో ఎవరు లేని సమయంలో మహిళలను భయపెట్టే విధంగా మద్యం మత్తులో వైసిపి కార్యకర్తలు హల్ చల్ చేసారని ఆమె అన్నారు....

## తారకరత్నకు నివాళులు అర్పించిన తెదేపా శ్రేణులు

**కాకినాడ**

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్న గూడెం గ్రామంలో ప్రముఖ కథానాయకుడు తేదేపా నాయకుడు నందమూరి తారకరత్న మృతిపట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.తారకరత్న మృతి పట్ల తెలుగుదేశం పార్టీకి చలన చిత్ర పరిశ్రమకు తీరనిలోటు అని చిన్నవయసులోనే దివికేగడం బాధా కరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని పలువురు తెలియజేశారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# మరో సారి సంధ్య శ్రీధర్ అరెస్ట్

**హైదరాబాద్ :**

సంధ్య కన్వెన్షన్ ఎండీ సంధ్య శ్రీధర్‌రావు మరోసారి అరెస్ట్ చేశారు. మరోసారి ఎందుకు అంటున్నాం అంటే.. ఇలా అరెస్ట్ అవ్వడం ఆయనకు నాలుగోసారి.. మధ్యతరగతి నుంచి సెలబ్రిటీల వరకూ ఎవరినైనా చీటింగ్ చెయ్యగలరా అనేస్థాయిలో ఆయన వ్యవహారం.. తాజాగా అమితాబ్ బచన్ బంధువులనూ మోసం చేసిన శ్రీధర్ మరోసారి పోలీసులకు చిక్కడారు. ట్రాక్టర్లు ఇప్పిస్తానని చెప్పి రూ. 250 కోట్ల మేర ముంచేసినట్లుగా పోలీసులకు అమితాబ్ బంధువులు ఫిర్యాదు చేశారు. అమితాబ్ బంధువుల ఫిర్యాదుతో సంధ్య శ్రీధర్‌ను అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు. ఇదిలావుంటే, గత ఏడాది గచ్చిబౌలిలో ఈవెంట్ మేనేజర్‌పై దాడి చేసిన శ్రీధర్‌రావు తెరపైకి రావడంతో బాధితులంతా పోలీస్‌స్టేషన్లకు క్యూ కడుతున్నారు. పుట్టలో నుంచి ఒక్కొక్కటిగా పాములు బయటికి వచ్చినట్టు.. శ్రీధర్‌రావు అరాచకాలన్నీ మళ్లీ వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. దాడి చేస్తున్న సీసీటీవీ దృశ్యాలు బయటికి రావడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు శ్రీధర్‌రావు .ఇప్పటికే పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న శ్రీధర్‌రావుపై కంప్లైంట్స్ వెల్లువెత్తుతున్నాయి. ఆర్గానిక్ ఫుడ్ బిజినెస్ చేసుకుంటున్న తనను ఇబ్బంది పెడుతున్నాడంటూ పోలీసులను ఆశ్రయించాడు బాధితుడు ఖుషీచంద్. షాపును ఓపెన్ చేయనివ్వకుండా తన మనుషులతో దౌర్జన్యం చేస్తున్నాడని వాపోతున్నాడు. కోర్టు ఆదేశాలను, పోలీసులను కూడా శ్రీధర్ లెక్క చేయడం లేదంటున్నాడు ఖుషీచంద్. ఒక్క చోట కాదు, ఒక్క కేసు కాదు, అనేక నేరాల్లో అరెస్టైన శ్రీధర్‌రావు బెయిల్‌పై బయట తిరుగుతున్నాడు. అయితే, అరెస్ట్ అవ్వడం, బెయిల్‌పై బయటికి రావడం? శ్రీధర్‌రావుకి అలవాటుగా మారిందంటున్నారు బాధితులు.

# నెల్లూరులో ర్యాగింగ్... విద్యార్థి సూసైడ్

**నెల్లూరు, :**

నెల్లూరు జిల్లా కావలి సమీపంలో ఓ విద్యార్థి రైలు కిందపడి చనిపోయిన ఘటనలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొదట దీన్ని ఓ ప్రమాదం అనుకున్నారు రైల్వే పోలీసులు. ఉదయం వాకింగ్ కి వచ్చిన విద్యార్థి రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని చనిపోయాడని అనుకున్నారు. ఆ విధంగా దర్యాప్తు ప్రారంభించారు. కానీ తల్లిదండ్రులు అది ఆత్మహత్య అంటున్నారు. ర్యాగింగ్‌కి బలైపోయాడని ఆరోపిస్తున్నారు. నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం శంకరనగరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ టి. పెంచలయ్య, లక్ష్మి కుమారి దంపతుల కుమారుడు ప్రదీప్. ప్రదీప్ కావలిలోని ఖీఖీ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. సెకండ్ ఇయర్ కి వచ్చినా ర్యాగింగ్ భూతం అతడిని వెంటాడింది. ఫస్ట్ ఇయర్ లో ఎలాగోలా నెట్టుకొచ్చినా, సెకండ్ ఇయర్ లో ర్యాగింగ్ భరించలేకపోయేవాడినని తల్లిదండ్రులకు చెబుతుండేవాడు ప్రదీప్. బోగోలు మండలం కడనూతలలోని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న కాలేజీ ఖీఖీ ఇంజినీరింగ్ కాలేజీ. ఈ కాలేజీ ఇప్పుడు వార్తల్లోకెక్కడంతో రాజకీయంగా కూడా ఇదో సంచలన విషయంగా మారింది. ఎమ్మెల్యేకి చెందిన కాలేజీలో కూడా ర్యాగింగ్ జరుగుతోందని, ఆ ర్యాగింగ్ వల్లే ప్రదీప్ ఆత్మహత్య చేసుకున్నాడని అంటున్నారు. అమ్మాయిల ఫోన్ నెంబర్లు కావాలంటూ ప్రదీప్ ని ర్యాగింగ్ చేసేవారట సీనియర్లు. వారి క్లాస్ మేట్స్ అమ్మాయిల ఫోన్ నెంబర్లు కావాలని ప్రదీప్ ని వేధించేవారట. బీర్లు, బిర్యానీ కొనిపెట్టాలంటూ ఒత్తిడి చేసేవారట. ఆటో డ్రైవర్ కొడుకు కావడం, మధ్యతరగతి కుటుంబం కావడంతో డబ్బులు ఇవ్వలేక, వారు పెట్టే టార్చర్ భరించలేక చాలాసార్లు ప్రదీప్ కుటుంబ సభ్యులకు ఈ విషయం చెప్పాడని అంటున్నారు. డబ్బులు లేవని చెబితే సెల్ ఫోన్ లాక్కునేవారని చెప్పేవాడట ప్రదీప్. ర్యాగింగ్ విషయం కాలేజీలో ఫిర్యాదు చేస్తామంటే ప్రదీప్ భయపడేవాడని చెబుతున్నారు తల్లిదండ్రులు. అందుకే తాము మొదట్లో వెనకడుగు వేశామని, ఆ తర్వాత ధైర్యంగా కాలేజీల ఫిర్యాదు చేశామని, టీసీ ఇచ్చేయమని అడిగామని, కానీ యాజమాన్యం పట్టించుకోలేదని చెబుతున్నారు ప్రదీప్ పేరెంట్స్. దీంతో వారు కూడా సైలెంట్ గా ఉండిపోయారు. వారం రోజులనుంచి ర్యాగింగ్ మరీ ఎక్కువైందని ఇంట్లో చెప్పేవాడట ప్రదీప్. వారి పేర్లు చెప్పాలని అడిగితే మాత్రం సైలెంట్ గా ఉండేవాడట. హాస్టల్ వదిలి వెళ్లిపోతే చంపేస్తామని కూడా బెదిరించారట. దీంతో హాస్టల్ వదిలి రాలేక, యాజమాన్యానికి వారెవరో చెప్పలేక ప్రదీప్ సతమతం అయిపోయాడట. ఆ తర్వాత శివరాత్రికి సెలవలు రావడంతో ప్రదీప్, కావలి కలుగోళమ్మ పేటలో ఉన్న చిన్నమ్మ ఇంటికి వెళ్లాడని చెబుతున్నారు తల్లిదండ్రులు. అక్కడే ఉండి తిరిగి కాలేజీకి వెళ్తాడని భావించామని, ఇలా ప్రాణాలు తీసుకుంటాడని అనుకోలేదన్నారు. కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని అంటున్నారు పేరెంట్స్. ప్రమాదంగా ఈ కేసు రిజిస్టర్ చేశామని, ఆత్మహత్య అని చెబుతున్నందున దీన్ని బిట్రగుంట స్టేషన్ కు బదిలీ చేస్తామంటున్నారు రైల్వే పోలీసులు. ప్రదీప్ తల్లిదండ్రులు మాత్రం చేతికి ఎదిగొచ్చిన కొడుకు ఇలా ఆత్మహత్య చేసుకుంటాడని అనుకోలేదని భోరున విలపిస్తున్నారు

# శంషాబాద్ లో డ్రైవ్ ఇన్ థియేటర్

**హైదరాబాద్ :**

హైదరాబాద్‌కు మరో వినోద కేంద్రం అతి త్వరలో రాబోతోంది. ఇప్పటిదాకా ఇతర నగరాలకే పరిమితం అయిన డ్రైవ్ – ఇన్ ఓపెన్ ఎయిర్ థియేటర్ ఇక హైదరాబాద్‌లో కూడా కొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. దీంతో ఇకపై సినిమాకు వెళ్లడంలో కొత్త అర్థం రానుంది. ఈ డ్రైవ్ – ఇన్ థియేటర్ రాకతో ఇక సినిమా ప్రియులకు పండగ అనే చెప్పాలి. ఎంచక్కా సొంత కార్లను లోపలి వరకూ డ్రైవ్ చేసుకుంటూ వెళ్లి అక్కడుండే పెద్ద స్క్రీన్ మీద సినిమా చూస్తూ ఎంజాయ్ చేయవచ్చు. అక్కడే లభించే కావాల్సిన ఫుడ్‌ను ఆర్డర్ చేసుకొని కారు సీట్‌లోనే కూర్చొని పెద్ద తెరపై సినిమాను ఆస్వాదించవచ్చు. హైదరాబాద్‌లో మొట్టమొదటి డ్రైవ్ – ఇన్ థియేటర్ శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలో ఏర్పాటు కానుంది. ఇది ఇండియాలోనే మొట్టమొదటి ఎయిర్ పోర్టు డ్రైవ్ – ఇన్ థియేటర్ కావడం విశేషం. ఇప్పటికే హైదరాబాద్‌లో స్టార్లిట్ సినిమాస్ వంటి సంస్థలు డ్రైవ్ – ఇన్ థియేటర్ నిర్వహిస్తున్నా, ఇది రోజూ అందుబాటులో ఉండడం లేదు. కానీ, త్వరలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిపోర్టులో ప్రారంభించే డ్రైవ్ – ఇన్ థియేటర్ శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నారు. ఆర్‌జీఐ ఎయిర్ పోర్టు పరిసరాల్లో ఏర్పాటు చేసే శాశ్వత డ్రైవ్ – ఇన్ ఓపెన్ థియేటర్‌తో నగరవాసులు సినిమాకు వెళ్లడంలో కొత్త అనుభూతి చెందనున్నారు. ఎయిర్ పోర్టు చుట్టుపక్కల అందమైన ప్రదేశాలు, ప్రశాంతమైన వాతావరణం నడుమ సినిమా చూస్తూ ప్రేక్షకులు ఆహ్లాదకరమైన అనుభవం పొందనున్నారు. శాశ్వత ఓపెన్ ఎయిర్ థియేటర్ తో పాటుగా ఒక ఆక్వా గోల్ఫ్ కోర్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఆక్వా గోల్ఫ్ కోర్స్ అంటే.. నీటిలో గోల్ఫ్ ఆడడం. మామూలు గోల్ఫ్ కోర్సుల్లో గ్రీన్ ఫ్లోరింగ్ ఉంటుంది. ఆక్వా గోల్ఫ్ అంటే ఏకంగా ఒక కొలనులో గోల్ఫ్ ఆడతారు. ఇందులో బాల్స్ నీటిపై తేలుతూ ఉంటాయి. ఆ బాల్స్‌ను నీటిలోనే ఏర్పాటు చేసిన గోల్స్‌లో పడేలా కొట్టాలి. ఈ డ్రైవ్ ఇన్ థియేటర్, ఆక్వా గోల్ఫ్ కోర్స్ లు ఎప్పటి నుంచి ప్రారంభం అవుతాయనేదానిపై ఇంకా ఎలాంటి స్పష్టతా లేదు. ఆ ఓపెన్ థియేటర్‌లో ఎన్ని కార్ల సామర్థ్యం ఉంటుంది? టికెట్ ధర ఎంత ఉంటుందనేది కూడా ఇంకా ఖరారు కాలేదు. మొత్తానికి ఆ డ్రైవ్ ఇన్ థియేటర్ అందుబాటులోకి వస్తే నగరవాసులు సినిమా చూడడంలో కొత్త అనుభూతి పొందనున్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతే మా ఆకాంక్ష

**-నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కృషి**


**-విద్యార్హతకు తగిన ఉద్యోగాన్ని ఎంపిక చేసుకోవాలే**

**-పేద విద్యార్థులకు అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు**

**-జాబ్ మేళాతో ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం**

**-జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్**

**మంథని**




అట్టడుగు వర్గాల అభ్యున్నతే మా ఆకాంక్ష అని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తనవంతు కృషి చేస్తున్నానని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ గారు మాట్లాడుతూ ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తూ నిరుద్యోగులుగా ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఎంతో మంది తనవద్దకు తల్లిదండ్రులను తీసుకువచ్చి ఏదో ఒక ఉద్యోగం ఇప్పించాలని కోరడం బాధాకరంగా ఉందన్నారు. ఉన్నత విద్యాభ్యాసం చేసిన యువత తమ విద్యార్హతకు తగిన ఉద్యోగం ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ఈ ప్రాంతంలోని నిరుద్యోగుల కలలకు సాకారం చేకూర్చాలన్న ఆలోచనతో 52 బహుళజాతి కంపెనీల సహకారంతో పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలో జాబ్‌మేళా ద్వారా ఈ ప్రాంతంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే సుదూర ప్రాంతాలని ఆ అవకాశాలను వదులుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ జాబ్ మేళాలో మాత్రం ప్రతి ఒక్కరు తమ విద్యార్హతకు తగిన ఉద్యోగ అవకాశాలను ఆయా కంపెనీలలో ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని ఆయన చెప్పారు. ఎంతో యువకులు ఉద్యోగ అవకాశాలు ఉన్నా సుధూర ప్రాంతాలని, వేతనం తక్కువని తమకు వచ్చిన అవకాశాలను చేజార్చుకుంటారని, ఎవరు కూడా అలా చేయకూడదని హితవు పలికారు. ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చినా ఎంత వేతనం ఉన్నా వదులుకోవద్దన్నారు. ఒకప్పుడు ఉద్యోగాల కోసం పట్టణాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితులు ఉండేవని, అలాంటి పరిస్థితులు ఈప్రాంత నిరుద్యోగ యువతకు రావద్దన్నదే మా ఆలోచన అని అన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించి వారి కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంత పేద ప్రజలకు తనవంతు సాయం అందించాలన్నదే తన సంకల్పమని, ఇందులో బాగంగానే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పదేళ్ల క్రితమే తనతల్లి పేరున ట్రస్టును స్థాపించి పేద బడుగు బలహీనవర్గాలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా నిరుపేద విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచన చేసి ప్రభుత్వ కళాశాలల్లోని పేద విద్యార్థులకు మధ్యాహ్న బోజనం అందించడం జరుగుతోందన్నారు. అలాగే విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించే దిశగా ప్రతి కళాశాల, మోడల్ స్కూల్‌ల్లో మోటివేషన్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాన్ని సైతం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎంతో మంది పేద విద్యార్థులకు పుట్ట లింగమ్మ ట్రస్టు అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ జాబ్‌మేళాలో 52 బహుళజాతి కంపెనీ ప్రతినిధులు హాజరవుతున్నారని, విద్యార్హతకు తగిన ఉద్యోగాలకు వెంటనే ఎంపిక చేస్తారని, ప్రతి ఒక్కరికి ఈ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేళాలో ఉద్యోగ అవకాశాలు వచ్చిన వారు తమ వేతనం ద్వారా ప్రతి నెల ఒక్క రూపాయి పుట్ట లింగమ్మ ట్రస్టు విరాళంగా ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. భూపాలపల్లి జెడ్పీ ఛైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ మాట్లాడుతూ తాను ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగం కోసం బెంగళూరు వెళ్లానని, ఆనాడు ఉద్యోగాల కోసం ఎంతో కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చేదన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య నిర్మూలించేందుకు జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు గొప్పగా ఆలోచన చేసి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం అదృష్టంగా బావించాలని అన్నారు. 52బహుళజాతి కంపెనీలతో ఏర్పాటు చేసిన ఈ జాబ్‌మేళాలో ప్రతి ఒక్కరు ఉద్యోగ అవకాశాన్ని సాధించుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నిరుపేద వర్గాల అభ్యున్నతి కోసం గొప్పగా ఆలోచన చేసే నాయకుడు పుట్ట మదు అని, అలాంటి నాయకుడికి ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారని అన్నారు. నిరుద్యోగులు ఎవరిపై ఆధారపడకుండా ఉద్యోగ అవకాశం కల్పించి వారికి మంచి భవిష్యత్ ఇవ్వాలని ఆలోచన చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. అనంతరం వివిధ సంస్థలు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూ స్టాళ్లను జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, వందలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# మార్చికి ముందే మంటలు

**హైదరాబాద్ :**




మార్చ్? నెల రాకముందే.. భానుడి భగభగలు మొదలయ్యాయి! అప్పుడే.. దేశంలో తొలి హీట్?వేవ్? హెచ్చరికలు జారీ చేసేసింది భారత వాతావరణశాఖ (ఐఎండీ). రానున్న రెండు రోజుల్లో.. పశ్చిమ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ముఖ్యంగా గుజరాత్‌లోని కచ్ కోంకణ్ ప్రాంతాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేసింది."వెస్టర్న్? డిస్టర్బెన్స్? ప్రభావం పశ్చిమ హిమాలయ ప్రాంతాలపై ఆదివారం నుంచి ఉంటుంది. ఫలితంగా కశ్మీర్?, హిమాచల్? ప్రదేశ్?, ఉత్తరాఖండ్?, పఠాన్?కోట్? ప్రాంతాల్లో రానున్న 2-3 రోజుల్లో వర్షాలు కురవొచ్చు. ఇక దేశవ్యాప్తంగా.. కనిష్ఠ- గరిష్ఠ ఉష్ణోగ్రతలు.. ఇప్పటికే సాధారణం కన్నా ఎక్కువ స్థాయిలో ఉన్నాయి. పశ్చమ తీరం, గుజరాత్? ప్రాంతాల్లో హీట్? వేవ్స్? వస్తాయని ముందే హెచ్చరించాము. సోమవారం నుంచి 2, 3 రోజుల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలకు చేరవచ్చు," అని ఐఎండీ శాస్త్రవేత్త డా. నరేశ్? మీడియాకు వెల్లడించారు.: శిమ్లాలో తేలికపాటి వర్షపాతం నమోదవుతుందని నరేశ్? స్పష్టం చేశారు. దక్షిణ భారతంలో పొగమంచు కూడా కనిపించడం లేదు, ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. వాయువ్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లోనే, ఉదయం పూట పొగమంచు కనిపిస్తోందని అన్నారు. ఇక దేశ రాజధాని ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రత 10 డిగ్రీల కన్నా ఎక్కువగానే ఉందని నరేశ్? వెల్లడించారు. రానున్న రోజుల్లో అది 1 డిగ్రీ పడొచ్చని, వాతావరణంలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని స్పష్టం చేశారు : దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు గత కొన్ని రోజులుగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమ తీరంలోని రాష్ట్రాలపై ప్రభావం ఎక్కువగా ఉంది. గుజరాత్?, మహారాష్ట్ర, గోవా, కర్ణాటకలో సాధారణ ఉష్ణోగ్రతల డీవియేషన్? 5-10 డిగ్రీలు ఎక్కువగా ఉంటున్నాయి. ఫిబ్రవరి అంటే దేశంలో శీతాకాల సమయం. కానీ గుజరాత్?లోని బుజ్? ప్రాంతంలో గత వారంలో 40 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. సాధారణం కన్నా ఇది 10 డిగ్రీలు ఎక్కువ. రాజస్థాన్? బికనీర్‌లో అత్యధిక ఉష్ణోగ్రత 36.8 డిగ్రీలుగా ఉంది. జమ్ముకశ్మీర్?లో సాధారణ ఉష్ణోగ్రతల కన్నా డీవియేషన్? 7-9 డిగ్రీలు ఎక్కువగా ఉంటోంది. సాధారణంగా శీతాకాలంలో పలు ప్రాంతాల్లో వర్షాలు పడతాయి. ఈ ఏడాది అలా జరగలేదు. ఫలితంగా.. దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ఫిబ్రవరి నుంచే పెరగడం మొదలుపెట్టాయి. రానున్న రెండు వారాల పాటు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వార్తలతో ప్రజలు భయపడిపోతున్నారు.

# స్వామి అమ్మవార్ల సేవలో గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్

**శ్రీశైలం**





శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరి చందన్ దంపతులు ఆలయం వద్దకు ఉదయం చేరుకున్నారు. గంగాధర మండపం వద్ద రాష్ట్ర గవర్నర్ కి, వారి ధర్మపత్ని సుప్రభ హరిచందన్, వారి కుమారుడు ప్రశంజిత్ హరిచందన్, వారి కోడలు సరోజిని హరిచందన్ లకు ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఈఓ లవన్న, అర్చకస్వాములు, వేద పండితులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకుని హారతిని స్వీకరించారు. తదుపరి శ్రీ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి మల్లికా గుండంలో (సరస్వతీ నదీ అంతర్వాహిని) ప్రతిబింబించే ఆలయ విమాన గోపురాన్ని దర్శించుకున్నారు. తదుపరి శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరి చందన్ కుటుంబానికి అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. తరువాత శేషవస్త్రాలను, లడ్డుప్రసాదాలను మరియు శ్రీస్వామిఅమ్మవార్ల జ్ఞాపికను ధర్మకర్తల మండలి అధ్యక్షులు అందచేశారు.

ప్రజా తపన
prajathapana.com






Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950